# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 9 ఫిబ్రవరి 2026 | సంపుటి: 22 | సంచిక: 136 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### మలేషియా పర్యటనలో ప్రధాని మోదీకి
## అరుదైన గౌరవ వందనం!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్‌లో, ప్రధాన మంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకు ముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. తన పర్యటన మొదటి రోజున, ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ఉమ్మడి విలువలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది.

**- న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (నినాదం)**



2



### డీఎంకే, ఎన్డీయే
## మధ్యే పోటీ..

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఎన్డీఏ గట్టి పోటీ ఇవ్వనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఎన్డీటీవీ ప్రాఫిట్ సదస్సు 2026లో పాల్గొన్న నిర్మలమ్మ మాట్లాడుతూ.. ఎన్డియే బలంగా, చెక్కుచెదరకుండా ఉందని, చాలా సమన్వయంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

- చెన్నై (నినాదం)



### పంట పొలాల్లో కూలిన
## శిక్షణా విమానం

కర్ణాటకలో శిక్షణా విమానం కుప్పకూలింది. కర్ణాటక బాబలేశ్వర్ జిల్లా మంగళూరులో ఓ శిక్షణా విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. రెండు సీట్ల విమానం ట్రైనింగ్‌లో భాగంగా ప్రయాణంలో ఉండగా అకస్మాత్తుగా ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. అప్రమత్తమైన పైలట్ అత్యవసర ల్యాండింగ్ ప్రయత్నం చేశారు.


- బెంగళూరు, (నినాదం)



### పంజాబ్ సీఎంకు
## కేంద్రం షాక్..

కేంద్రప్రభుత్వం పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు ఝలక్ ఇచ్చింది. పొలిటికల్ క్లియరెన్స్ లేదనే కారణంతో తన విదేశీ పర్యటనను రద్దు చేసింది. కేంద్రం భగవంత్ మాన్ విదేశీ పర్యటనను రద్దు చేయడం ఇది వరుసగా మూడోసారి. భగవంత్ మాన్ నెదర్లాండ్స్‌లోని చెక్ రిపబ్లిక్‌లో పర్యటించాల్సి ఉంది.

- చండీగఢ్ (నినాదం)



### ఎప్ స్టీన్ ఫైల్స్‌లో 169 సార్లు
## దలైలామా పేరు!

ఇటీవల అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్‌లో రాజకీయ నాయకులు, పెద్ద వ్యాపారవేత్తలు, బిలియనీర్లు, ప్రముఖులు సహా అనేకమంది పేర్లు ఉండటంతో అంతర్జాతీయంగా సంచలనం రేపుతోంది. బౌద్ధ మత ఆధ్యాత్మిక గురువు దలైలామా పేరు 169 సార్లు ప్రస్తావించబడిందని వార్తలు రావడంతో పెను దుమారానికి దారి తీసింది.

- న్యూఢిల్లీ (నినాదం)

### భూపాలపల్లి జిల్లా
# రద్దు జరగదు

**రాష్ట్ర సాధనలో గని కార్మికుల పాత్ర కీలకం**

**గోదావరి పర్యావరణాన్ని పర్యాటక ప్రాంతంగా మారుస్తాం**

*పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న అప్పటి పాలకులు ఫోన్ ట్యాపింగ్‌తో ఎవరిని వదలలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.*

*- జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (నినాదం):*

### ఫోన్ ట్యాపింగ్‌లో ఎవ్వరినీ వదల్లేదు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఫోన్ ట్యాపింగ్‌తో ప్రతిపక్ష నాయకులు, జర్నిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదుని, భార్యభర్తలు ఫోన్లు విన్న పాపాత్ముడు ఎవరైనా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు. వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి వారి మాటలు విని ఆస్తులురాయించుకున్నారని, టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ అన్నారు. తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారని, తెలంగాణ ఉద్యమంలో కర్త, క్రియగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వ్యవహారించారని ఆయన అన్నారు. తెలంగాణను సాధించడంలో ...మిగతా 2లో

*జిల్లాల పునర్విభజనపై సీఎం కీలక ప్రకటన చేశారు. గత కొద్ది రోజులుగా భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లాలను రద్దు చేసే ఆలోచన లేదని, కొత్త వాటిని ఏర్పాటు చేసే ఉద్దేశం కూడా ప్రస్తుతం లేదని తేల్చి చెప్పారు.*





### సాగుకు ఉచిత విద్యుత్
## కాంగ్రెస్ ఘనతే

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కేసీఆర్ నిధులివ్వలేదు: భట్టి విక్రమార్క**

*బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు.*

*-వైరా, (నినాదం)*

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, కాలనీలు నిర్మించిందని చెప్పారు. ఇప్పుడు కూడా అదే తరహాలో ఇస్తున్నామన్నారు. ''మన నిధులు మనకే ఖర్చు చేయాలని పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం నిధులను పేదల కోసం ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కేసీఆర్ నిధులు ఇవ్వలేదు. సాగుకు ఉచిత విద్యుత్‌ను మొదటిసారి అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి'' అని భట్టి విక్రమార్క కోరారు.

## ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం



ఉద్యోగాల పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు.

– తాండూరు (నినాదం)

2

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

**జగన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

- వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- కరీంనగర్‌లో మంత్రితో కలిసి ప్రచారంలో పాల్గొన్న వెలిచాల రాజేందర్రావు



2



2

### సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు
## పదవీ విరమణ చేస్తా

**ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు**

**తన పనిని కొనసాగించమంటూ సంఘ్ కోరిందన్న భాగవత్**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు.

**-నాగ్‌పూర్, ఫిబ్రవరి 8 (నినాదం)**



### కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు
## అక్రెడిటేషన్లు ఇవ్వాల్సిందే

**టి యు డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నినాదం):**

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వచ్చేవరకు ఈ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అండగా ఉంటుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫిరెన్స్ లో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల సంఖ్యను భారీగా తగ్గించడానికి 252 జీవోను ...మిగతా 2లో

# రోగాల ఇసుక ర్యాంపులు

### లారీల వలన ప్రమాదాలు.. జబ్బులు

- దుమ్ము ధూళితో జనం ఉక్కిరిబిక్కిరి
- కనీసం రోడ్డు తడిపించని కాంట్రాక్టర్లు
- జనం ఘోష పట్టించుకోని అధికారులు

5



*"ఎంకిపెళ్ళి సుబ్బిచావుకి వచ్చిందన్నట్లు ప్రభుత్వానికి, రైజింగ్ కాంట్రాక్టర్లకు, ఇసుక ర్యాంపు సొసైటీలకు, అధిక ఆదాయం ఇస్తున్న ఇసుక ర్యాంపులు ప్రజలకు మాత్రం రోగాలు తెస్తున్నాయి. ఇసుక ర్యాంపులు ఉన్న ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రతిరోజు ర్యాంపులకు వచ్చిపోయే లారీల వలన దుమ్ము ధూళితో జనం ఉక్కిరిబిక్కిరై రోగాలబారిన పడుతున్నారు. మరోవైపు పైర్లు పాడవుతున్నాయి. ఇసుక తీయడంవల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.*

*ఇంకోవైపు ఇసుక లారీల అతివేగం ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. ఇక లారీల ట్రాఫిక్ జామ్‌తో భద్రాచలం - చర్ల రూట్‌లో గంటల కొద్దీ ప్రజలు పడుతున్న నరకయాతన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాసుల యాస తప్ప కాంట్రాక్టర్లకి, ప్రభుత్వానికి జనం బాధలు కనీసం పట్టడం లేదు. ఎంత చెప్పినా మారని పాలకుల, అధికారుల తీరుపై న్యాయం కోరుతూ కోర్టుమెట్లు ఎక్కడానికి పలువురు సిద్ధం అవుతున్నారు. "*



### ఆశ్రమ పాఠశాలలో
## ఫుడ్ పాయిజనింగ్

- 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి
- విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

2

### కీలక కేసులకు సంబంధించిన
# ఆధారాలన్నీ సురక్షితం

**'ఓటుకు నోటు' కేసు ఆధారాలు కాలిపోయాయన్నది అసత్యం**

- సాక్ష్యాలన్నీ 2021లోనే కోర్టుకు ఇచ్చామన్న డైరెక్టర్ శిఖా గోయల్
- ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన మెటీరియల్స్ కూడా సురక్షితం
- కొన్ని డాక్యుమెంట్లు మాత్రమే కాలిపోయాయి, డేటాకు నష్టం లేదని స్పష్టీకరణ

### 'ఫోరెన్సిక్' ప్రమాదం ఓ కుట్ర

**బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు మూడు గంటలు పట్టిందా..**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2



హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తీవ్రంగా ఖండించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి డేటా నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు.

**- హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నినాదం)**



ఒక్క అవకాశం ఇస్తే
**జరిగిన అన్యాయాన్ని**
## వివరిస్తా

- అరవ శ్రీధర్ వ్యవహారంలో పవన్ కళ్యాణ్‌కు బాధితురాలు విజ్ఞప్తి



## కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వాల్సిందే

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రభుత్వం తీసుకువచ్చి తీరని అన్యాయం చేసిందని, గతంలో 239 జీవో ద్వారా 23 వేల అక్రిడిటేషన్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు ఇస్తే ఆ సంఖ్యను పదివేల దాకా తగ్గించే దిశగా ఈ నూతన జీఓ వచ్చిందని ఆరోపించారు. అనేక పోరాటాలు చేసిన అనంతరం సవరణ జీవో 103 తీసుకువచ్చినప్పటికీ జర్నలిస్టులందరికీ న్యాయం జరగలేదని, కేవలం విభజించి పాలించాలన్న డెస్క్, బ్యూరో జర్నలిస్టులకు ఒకే రకమైన కార్డు మాత్రం ఇస్తామని ప్రకటించినప్పటికీ కేబుల్ జర్నలిస్టులకు సవరణ జీవోలో కూడా ఏమాత్రం న్యాయం జరగకపోవడం అన్యాయం అన్నారు. గతంలో ఐ అండ్ పి ఆర్ ద్వారా దాదాపు 44 కేబుల్ చానల్స్ కు రాష్ట్ర స్టయిల్ 12 కార్డులు చొప్పున జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ సంఖ్యను సున్నాకు పరిమితం చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. కేబుల్ రిపోర్టర్లకు న్యాయం జరిగే విషయంలో అవసరమైతే కోర్టుమెట్లు ఎక్కుతామని ప్రకటించారు. కేబుల్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సంఘీభావంగా మల్టీ సిగ్నల్ ఆపరేటర్లు ఒకరోజు కేబుల్ ప్రసారాలను కొన్ని గంటలపాటు నిలుపుదల చేసి తమ నిరసన తెలపాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో ముందుకు సాగుతోందని జర్నలిస్టులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వచ్చిన సందర్భం లేదని చెప్పారు. కేబుల్ చానల్స్ ను, శాటిలైట్ ఛానల్స్ ను వేరుగా చూడరాదని, అన్ని చానల్స్ లో పనిచేసేది జర్నలిస్టులే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు ఎరగాలన్నారు. ఎం ఎస్ ఓ ల సంఘం నాయకులు కొల్ల కిషోర్ మాట్లాడుతూ మల్టీ సిగ్నల్ ఆపరేటర్ల దృష్టిలో శాటిలైట్ ఛానల్ అయినా కేబుల్ ఛానల్ అయిన ఒకటే అని, అన్ని చానళ్లు కూడా వార్త ప్రసాదాలు అందిస్తాయన్నారు. కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ కు అన్యాయం జరిగితే ఒకరోజు కేబుల్ ప్రసారాలను నిలుపుదల చేసి తమ సత్తా ఏంటో చాటుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేబుల్ చానల్స్ నిర్వాహకులు,నాయకులు కడకంచి వెంకట్ ,చారి, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం)**

16 వ డివిజన్లో లో ఓడిపోతామనే భయంతో కొందరు పనికిమాలిన వాళ్ళు కార్పొరేటర్ అభ్యర్థి జగన్ రెడ్డి మనుషులను బెదిరిస్తున్నారని ఆ బెదిరింపులకు ఎవరు భయపడవద్దని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం రోజున కరీంనగర్లోని 16 వ డివిజన్ మల్కాపూర్ లక్ష్మీపూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డి కి మద్దతుగా జరిగిన కార్నర్ మీటింగ్లో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఓడిపోతామని భయంతోనే జగన్ రెడ్డి మనుషులను కొందరు పనికిమాలిన వాళ్ళు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆ బెదిరింపులకు ఎవరు భయపడరని స్పష్టం చేశారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు. బెదిరింపులపై పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని వారు తగిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగన్ రెడ్డిని డివిజన్ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రుణమాఫీ చేసి రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వము మీ ఆపదలో అండగా ఉండే ప్రభుత్వము ప్రజల క్షేమం కోరే ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్పొరేషన్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని రాజేందర్ రావు నేతృత్వంలో ప్రజలకు ఏ పని కావాలన్నా చేసి పెడతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృహత్తర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ, కంటి ముందు అభ్యర్థి ఇంటిముందు అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్న జగన్ రెడ్డిని డివిజన్ ప్రజలు గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందుతున్న ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్నర్ మీటింగ్ కు డివిజన్ ప్రజలు మహిళలు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఈశ్వర్ గౌడ్ కోటోజు శ్రీనివాసు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు–నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు.

# భూపాలపల్లి జిల్లా రద్దు జరగదు

మొదటి పేజీ తరువాయి

ముందుభాగంలో నిలబడ్డ ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డ అని, తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పాల్గొన్నారని ఆయన అన్నారు. ఆనాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారన్నారు.

**భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నరు..**

రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవని, జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసిన తర్వాత దీని పైన ఆలోచన చేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తామని తప్పుడు విషప్రచారం చేస్తున్నరని ఆయన అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలని భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పించారు. భూపాలపల్లి జిల్లాలో సరస్వతి పుష్కరాలు అద్భుతంగా నిర్వహించుకున్నామని, 1000 ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించి సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా జరిపించామని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం







చేస్తామని, మంత్రులు కొండా సురేఖ, సీతక్క మేడారం జాతరను అద్భుతంగా నిర్వహించారని వారిని అభినందించారు. 2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3, 4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తామని, గోదావరి పరివాక ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని, .ప్రజా ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలని, అపుడే మీ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు డా కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంగం చైర్మన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

**మౌళికవసతుల అభివృద్ధితోనే ఆర్థిక ప్రగతి...**

మౌళిక వసతుల అభివృద్ధితోనే గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి చేకూరుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో రూ.12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులు, రూ.74.15 కోట్లతో అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ఆయన ఘనంగా ప్రారంభోత్సవం చేసి ఆలయ ప్రాంగణంలో రావి మొక్క నాటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధితో పర్యాటక అవకాశాలు పెరుగుతాయన్నారు. కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ పునర్ ప్రతిష్టాపన అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సీఎం వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఫోరెన్సిక్' ప్రమాదం ఓ కుట్ర

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నినాదం):**

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిందని విమర్శించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారని ఆరోపించారు.

ఓటుకు నోటు కేసు జగద్విదితమని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి 2015లో ఎమ్మెల్యేలను కొనడానికి వచ్చి రూ.50లక్షల బ్యాగుతో కెమెరాల ముందు దొరికాడని గుర్తుచేశారు. ఈ కేసు నుంచి బయటపడటానికే రేవంత్ రెడ్డి కుట్ర చేశాడని అన్నారు. ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చిందని తెలిపారు. చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర అని అనుమానం వ్యక్తం చేశారు.

చలికాలంలో అగ్ని ప్రమాదాలు జరుగుతాయా దొంగతనం చేసి దొరికిపోవడం రేవంత్ రెడ్డికి అలవాటే అని కేటీఆర్ విమర్శించారు. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయి? చలికాలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరుగుతాయా అని ఆయన నిలదీశారు. చలికాలం పొద్దున 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిందట.. రేవంత్ రెడ్డి చెప్పే మాటలు మనం నమ్మాలా అని ప్రశ్నించారు. ఇది చేయించబడిన అగ్ని ప్రమాదం అని అన్నారు. తన క్రిమినల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని తెలిపారు. నేరాల విచారణలో ఫోరెన్సిక్ కీలక విభాగమని కేటీఆర్ తెలిపారు. వేలాది కేసుల వివరాలు అగ్గికి బుగ్గి అయ్యాయని పేర్కొన్నారు. ఎంతోమంది



క్రిమినల్స్ తప్పించుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీఎఫ్ఎస్ఎల్ ప్రకటన తూతూ మంత్రంగా ఉందని తెలిపారు. ఏం నష్టం జరగలేదంటూ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఇన్‌స్పెక్టర్ నిజాయితీగా పనిచేశాడని చెప్పారు. ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో స్పష్టంగా రాశారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల దాకా మంటలు అదుపు చేయలేదని.. బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పట్టిందా అని ప్రశ్నించారు. సాక్ష్యాలన్నీ మాయం చేయడానికి పోలీసులు సహకరించారని అన్నారు. మూడు అంతస్తుల భవనంలో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పడుతుందంటే నమ్మాలా అని ప్రశ్నించారు. మొదటి అంతస్తులో మంటలు ఆర్పడానికే మూడు గంటలా అని నిలదీశారు. మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారు ముఖ్యమైన కేసుల సమాచారం అంతా మొదటి అంతస్తులోనే ఉందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఎవరూ డ్యూటీలో లేరట.. మీడియాను మేనేజ్ చేసి తిమ్మిని బమ్మి చేశారని మండిపడ్డారు. ఏం జరగలేదని తప్పు అని ఒక ఇన్‌స్పెక్టర్ చెప్పారని తెలిపారు. సర్వర్ రూమ్ కూడా కాలిపోయిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారని చెప్పారు. సర్వర్‌లు కాలబెట్టినంక ఇంకేం ఉంటుందని కేటీఆర్ ప్రశ్నించారు. కుట్ర విజయవంతంగా పూర్తిచేశారని అన్నారు. 50 కంప్యూటర్లు తగలబడ్డాయని చెబుతున్నారని తెలిపారు. ఒక ప్రభుత్వం తమ ప్రభుత్వ కార్యాలయాన్ని తామే కాల్చిపారేయడం దేశంలో ఎక్కడా జరగదని విమర్శించారు.

**మేం సైంటిస్టులను తీసుకొని వస్తం.. మమ్మల్ని రానివ్వండి**

దొంగ, చీకటి ఏకమయ్యాయని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రే దొంగ అని అన్నారు. కేంద్రంతో రేవంత్ రెడ్డి ఇన్ని రోజులు మేనేజ్ చేసుకున్నాడని తెలిపారు. అమిత్ షా కాళ్లు పట్టుకుని అడుక్కున్నాడని పేర్కొన్నారు. చివరకు సాక్ష్యాధారాలను మాయం చేసే డెడ్లీ కుట్ర చేసిందని అన్నారు. ఇందులో కుట్రను కేంద్రం నిగ్గుతేల్చాలని కోరారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇది కుట్రపూరితంగా జరిగిందే.. ప్రమాదం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వేల కేసుల ఆధారాలు బుగ్గి చేశారని కేటీఆర్ మండిపడ్డారు. నేరగాళ్లు, రేపిస్టులు, దుర్మార్గులకు శిక్ష పడే అవకాశం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మేం సైంటిస్టులను తీసుకొని వస్తం.. మమ్మల్ని రానివ్వండి అని కోరారు. సీఎం రేవంత్ రెడ్డితో లాలూచీ లేకపోతే.. కేంద్రం ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ వచ్చి ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అంటాడని.. బడే భాయ్, ఛోటే భాయ్ బంధం లేకపోతే వెంటనే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని మేం బయటపెట్టినం.. సీఎం బామ్మర్ది పాత్ర ఉందని బయటపెట్టినం.. కానీ కేంద్రం విచారణ జరపడం లేదని తెలిపారు. దారుణ నేరానికి ఒడిగట్టిన నేరగాడిని బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితం

శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్తమైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు.

ముఖ్యంగా, తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చిచెప్పారు. ఆ కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ఎల్‌లో లేదని ఆమె తెలిపారు.

అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు (పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024) సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని గోయల్ చెప్పారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు కాలిపోయినా, వాటి డేటాను తిరిగి పొందే సాంకేతిక సామర్థ్యం తమ బృందానికి ఉందని, ఆధారాల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ల్యాబ్‌లో కాలిపోయినవి ఇప్పటికే కోర్టులకు సమర్పించిన డాక్యుమెంట్ల కాపీలేనని, ఒరిజినల్స్ కోర్టు వద్ద భద్రంగా ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ అగ్నిప్రమాదంపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మలేషియా పర్యటనలో ప్రధాని మోదీకి అరుదైన గౌరవ వందనం!

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మీరు నన్ను, నా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన తీరుకు, ఈ కొన్ని గంటల్లో సాంప్రదాయ ఆచారాలను పక్కనపెట్టి మలేషియా జీవితాన్ని చాలా అందంగా ప్రదర్శించిన తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు." "మీరు నిర్వహించిన అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచి ఉంటుంది" అని ప్రధాని మోదీ అన్నారు. "దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.

అంతకుముందు కౌలాలంపూర్‌లో వేలాది మంది భారతీయ సమాజ సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారతదేశం–మలేషియా సంబంధాలు నమ్మకం, సంస్కృతి, ఆర్థిక ఆశయాల ద్వారా నడిచే కొత్త యుగంలోకి ప్రవేశిస్తున్నాయని అన్నారు. భారతీయ ప్రవాసులను సజీవ వారధిగా ఆయన అభివర్ణించారు. శతాబ్దాల నాటి తమిళ మూలాలు, ఉమ్మడి సంప్రదాయాలు, సాంస్కృతిక కొనసాగింపును ఆయన జరుపుకున్నారు. మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీంను ఆయన ప్రశంసించారు. మలేషియా పర్యటనలో ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే IMPACT ఫ్రేమ్‌వర్క్‌ను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్యం, స్టార్టప్‌ల నుండి రక్షణ, సాంకేతికత వరకు, భారతదేశ పురోగతి మలేషియా విజయంతో విడదీయరానిదని మోదీ అభివర్ణించారు. 800 మందికి పైగా నృత్యకారులు ప్రదర్శించిన ఈ రికార్డు స్థాయి సాంస్కృతిక ప్రదర్శన రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి సాంస్కృతిక ప్రదర్శనను ప్రశంసించారు. కళాకారులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

వికారాబాద్ జిల్లా తాండూరులో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందిరా చౌక్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు.వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని రేవంత్ ప్రగల్బాలు పలికారని చెప్పారు. రేవంత్ పాలనలో యూరియా కష్టాలు తప్పడం లేదని అన్నారు. చెప్పులు క్యూలైన్లలో పెట్టి ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని మండిపడ్డారు. రైతుబంధు అడిగితే.. లాగులో తొండలు విడుస్తానని అంటున్నాడని విమర్శించారు. రెండున్నరేళ్లుగా సంక్షేమాభివృద్ధి లేక ప్రజలు గోసపడుతున్నారని తెలిపారు. బతుకమ్మ చీర లేదు.. కేసీఆర్ కిట్ లేదని విమర్శించారు. ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ మాట చెప్పిందని మండిపడ్డారు. ఫిబ్రవరి 8వ తేదీకి కూడా రైతుబంధు పడలేదని తెలిపారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇస్తామని మోసం చేశాడని అన్నారు. అత్తకు, కోడలికి ఇద్దరికీ రూ.2500 ఇచ్చిండా అని ప్రశ్నించారు. తులం బంగారం, రూ.4వేల పింఛన్, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, స్కూటీలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయిండని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి అభయహస్తం చూపారని.. అది అభయహస్తం కాదని.. భస్మాసుర హస్తమని అన్నారు. హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని



కేసులు పెట్టిన భయపడమని స్పష్టం చేశారు. 420 హామీలు అమలయ్యే దాకా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అబద్ధాలాడి అయినా గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. మొదటిసారి మోసం చేస్తే తప్పు ఎదుటి వారిదవుతుంది.. రెండోసారి మోసపోతే తప్పు మనది అవుతుందని అన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్

## 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి

**విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఫిబ్రవరి 8 (నినాదం):**

ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో గల ఓ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం దేవరపల్లిలోని ఆశ్రమ బాలుర వసతి గృహంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో) అధికారులతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న



తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు.


ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# ఒక్క అవకాశం ఇస్తే జరిగిన అన్యాయాన్ని వివరిస్తా

**అమరావతి, ఫిబ్రవరి 8 (నినాదం):**

ఏపీ రాజకీయాల్లో, జనసేన పార్టీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం పెను సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ ఘటనపై విచారణ జరిపేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ.. అరవ శ్రీధర్ నుంచి వివరాలు సేకరించింది. తన వద్ద ఉన్న ఆధారాలు కమిటీకి ఇచ్చానని.. అన్ని విషయాలు కూడా వెల్లడించానని.. కమిటీ విచారణ తర్వాత రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీడియాకు వెల్లడించారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి మీడియా సమావేశాలు నిర్వహించి అరవ శ్రీధర్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్న బాధిత మహిళ.. సోషల్ మీడియా వేదికగా కూడా కొన్ని వీడియోలను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ఒక వీడియోను రిలీజ్ చేసింది. తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని పవన్ కళ్యాణ్‌ను బాధిత మహిళ ఆ వీడియోలో కోరింది. తనకు జరిగిన అన్యాయాన్ని పవన్ కళ్యాణ్‌ను కలిసి వివరించాలని



భావిస్తున్నానని.. ఆయనే తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎవరు పడితే వాళ్లతో మాటలు పడాల్సిన దౌర్భాగ్యం తనకు పట్టలేదని.. ఒక్కసారి పవన్ కళ్యాణ్‌ను కలిసే అవకాశం తనకు ఇస్తే.. అసలు మొత్తం ఏం జరిగింది అనేది పూర్తిగా వివరిస్తానని ఆ వీడియోలో తెలిపింది. అంతేకాకుండా అరవ శ్రీధర్.. ఒక ఎమ్మెల్యే కాకున్నా.. ప్రభుత్వ విప్ పదవి లేకుండా ఒక సాధారణ వ్యక్తి అయితో తనకు అతడు చేసిన ద్రోహానికి ఇప్పటికే అరెస్ట్ అయి జైలులో ఉండేవాడని ఆ మహిళ పేర్కొంది. అరవ శ్రీధర్ ప్రస్తుతం పదవిలో ఉన్నాడు కాబట్టే ధైర్యంగా బయట తిరుగుతున్నాడని సంచలనం ఆరోపణలు గుప్పించింది. దీన్ని బట్టి చూస్తుంటే.. ఈ వ్యవహారంపై అందరూ కలిసి రాజకీయం చేస్తున్నట్లు అర్థం అవుతోందని తెలిపింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. ఈ వ్యవహారంలో రాజకీయం చేస్తోంది అరవ శ్రీధరేనని.. తాను ఎలాంటి రాజకీయాలు చేయట్లేదని బాధిత మహిళ స్పష్టం చేసింది. మరోవైపు.. జనసేన పార్టీ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. ఈ ఘటనలో నిజానిజాలు తెలుసుకునేందుకు.. ఇటీవలే జనసేన పార్టీ ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆ కమిటీ ముందు హాజరై పూర్తి వివరాలు వెల్లడించారు. తన వద్ద ఉన్న ఆధారాలు అన్నింటినీ కమిటీకి అప్పగించానని.. ఈ వ్యవహారంలో పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని అరవ శ్రీధర్ తేల్చి చెప్పారు. ఈ విషయం తమ పర్సనల్ విషయమని.. దీన్ని పార్టీకి గానీ, పవన్ కళ్యాణ్‌కు గానీ ఆపాదించి మాట్లాడవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.





# అభివృద్ధికి నోచుకోని 25వ వార్డు

**సమస్యల వలయంలో వార్డు ప్రజలు**

**మార్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం**

**కాంగ్రెస్ అభ్యర్థి వాసవి రాజకుమార్‌ను గెలిపించండి**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి వెంకన్న**

**జమ్మికుంట, ఫిబ్రవరి 8(నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 25 వ వార్డు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని గత పాలకుల నిర్లక్ష్యానికి వార్డు ప్రజలు అవస్థలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు దొమ్మాటి వెంకన్న ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రావికంటి వాసవి రాజకుమార్ లతో కలిసి ఆయన ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, గతంలో పనిచేసిన నాయకులు తమ స్వార్థం కోసం కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేశారని అభివృద్ధి కొరకు వచ్చిన నిధులను తమ సొంత ఇంటి దిక్కు నిధులను మళ్లించుకొని స్వలాభం పొందినట్లు తెలిపారు. 25 వ వార్డు అభివృద్ధి చెందాలంటే ప్రజల్లో మార్పు రావాలని ఒకసారి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రావికంటి వాసవి రాజకుమార్ ల చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో వారిని గెలిపించాలని అప్పుడే వార్డు అభివృద్ధి చెందుతుందని వెంకన్న తెలిపారు.

**మోసపూరిత మాటలను ప్రజలు నమ్మొద్దు..**

25వ వార్డు ప్రజలు చైతన్యవంతులని ఇప్పటికైనా మేలుకొని మోసపూరిత మాటలు చెప్పే నాయకులను నమ్మకుండా నిజాయితీగా పనిచేసే వాసవి రాజకుమార్ లను గెలిపించాలని కోరారు. గతంలో ఇదే వార్డులో నేను పోటీ చేసి ఓడిపోయినప్పటికీ వాసవి రాజకుమారుల గెలుపు కోసం పూర్తిస్థాయిలా పనిచేస్తున్నానని వారి గెలుపే లక్ష్యంగా కొనసాగుతున్నట్లు వెంకన్న తెలిపారు.

**మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం..**

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్తుందని వెంకన్న తెలిపారు. మనం తినే అన్నం సన్న బియ్యం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తుంది అంతేకాకుండా ప్రతి మహిళ ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తూ వారి పనులు స్వతంత్రంగా చేసుకుంటున్నారు ఇది మన కళ్ళ ముందు కనబడుతున్న నిజం కాదా అని ఆయన అన్నారు. గత సంవత్సరాల పాలన లో ఒక్క నివేషణ స్థలం ఇవ్వలేదని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని కనీసం రేషన్ కార్డులో ఒక పేరు కూడా నమోదు చేసుకోలేని దుస్థితిలో మనం ఉన్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. ఒక అవకాశం ఇచ్చి వాసవి రాజకుమార్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇప్పటికే వాటిలో 14 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని గతంలో 29వ వార్డు లో కౌన్సిలర్ గా పనిచేసిన రాజకుమార్ అవినీతి రహిత పాలన అందించారని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల.. ఆత్మీయ సమ్మేళనం

**జవహర్ నగర్/ ఫిబ్రవరి 8 (నినాదం) :** మిత్రుల పలకరింపులు... చిన్ననాటి జ్ఞాపకాలు.... చిన్నప్పటి చిలిపి చేష్టలు.... కోతికొమ్మచ్చి ఆటలు... పాటలు వెరసి 1982 నుండి 1993 బ్యాచ్ 43 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనానికి యాప్రాల్ ప్రాథమిక పాఠశాల ఆదివారం... వేదికైంది. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా యాప్రాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం 1982 నుండి 1983 బ్యాచ్ 43సంవత్సరాల ఆత్మీయ సమ్మేళశీ యాప్రాల్ ప్రాథమిక పాఠశాలకే ఆదర్శశీ మిత్రుల పలకరింపులు చల్లటి జ్ఞాపకాలను పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత ఒకే వేదికపైకి చేరిన పాత మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. గురువందనం కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులే మా సంపద అని ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమస్యలు వచ్చినపుడు ఒత్తిడికి గురికాకుండా ఎదురుకోవాలి. మహిళల విషయంలో మాట్లాడుతూ పొదుపు విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు ఎక్కడపడితే అక్కడ చిరు తిళ్లు బయట పదార్థాలు తినకూడదని ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు.తరగతి గదుల్లో చేసిన అల్లరి, ఆటపాటలు, మరియు కలిసి పంచుకున్న భోజనాల గురించి స్నేహితులు గుర్తుచేసుకున్నారు.



ప్రతిభావంతులైన విద్యార్థులకు సహకారం అందిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సామూహిక విందులో అందరూ కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగుతూ సరదాగా గడిపారు. మళ్ళీ వచ్చే ఏడాది కూడా ఇలాగే కలుసుకోవాలని ప్రతిజ్ఞ చేస్తూ, బరువెక్కిన హృదయాలతో మిత్రులు వీడ్కోలు తీసుకున్నారు. ఉపాధ్యాయుల, పురుషోత్తం. మల్లారెడ్డి. రాజమౌళి. విద్యార్థులు. ధీరేందర్, శ్రీనివాస్, ప్రభుదాస్, హరిదాస్, టమాటా శ్రీనివాస్, కటిక శ్రీనివాస్, రాజు, కొండల్, డి. సునీత గౌడ్, చాకలి స్వరూప, మంజుల గౌడ్, పెంటమ్మ , కన్యాకుమారి రెడ్డి సులోచన రెడ్డి వై రాణి రెడ్డి సువర్ణ రెడ్డి టీ నాగరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో.. దివ్యాంగులకు
# కనీస సౌకర్యాలు కల్పించండి

**మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి ఆదేశం**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి 8 (నినాదం):** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న ఎన్నికలను పురస్కరించుకొని ఓటు హక్కు వినియోగించుకునే దివ్యాంగులైన ఓటర్లకు కనీస అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ ప్రక్రియలో వారు చురుకుగా పాల్గొనేందుకు ప్రోత్సహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో ఉన్న దివ్యాంగుల ఓటర్ల సంఖ్యను బట్టి, ర్యాంపులు, వీల్ చైర్లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని, దివ్యాంగులైన ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించాలని కలెక్టర్ వివరించారు. వికలాంగులకు ప్రాధాన్య ప్రవేశ పాసులు జారీ చేయాలని,



దివ్యాంగులు క్యూలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వివరించారు.

## జాతీయస్థాయి ఉత్తమ ఎంటర్‌ప్రెన్యూర్
# అవార్డు దక్కించుకున్న నవీన్ గౌడ్




**సిద్దిపేట, ఫిబ్రవరి 08(నినాదం):** సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక నవీన్ గౌడ్‌కు 2026 సంవత్సరానికి జాతీయస్థాయి ఉత్తమ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు లభించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుండి 8వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌లో ఆయనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. మగధ హనీ, మగధ ఆయిల్స్ సంస్థల ద్వారా వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల్లో వినూత్న విధానాలు, నాణ్యమైన ఉత్పత్తులు, రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చేసిన విశేష కృషికి గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నవీన్ గౌడ్‌ను పలువురు అభినందిస్తూ, సిద్దిపేట జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

## క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2026లో
# రూ. 300 కోట్ల అమ్మకాలు, రూ.1,000 కోట్ల వ్యాపారం






**హైదరాబాద్, ఫిబ్రవరి 8(నినాదం):** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) హైదరాబాద్ తన మూడు రోజుల ప్రాపర్టీ షో 2026ను విజయవంతంగా ముగించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో రూ. 300 కోట్ల విలువైన అమ్మకాలు మరియు రూ. 1,000 కోట్ల వ్యాపార పైప్‌లైన్ సృష్టించబడిందని, ఇది బ్రాండ్ హైదరాబాద్‌పై కొనుగోలుదారుల బలమైన విశ్వాసాన్ని మరియు నగరాన్ని శాశ్వత నివాస గమ్యస్థానంగా మార్చుకునే ఆసక్తిని ప్రతిబింబిస్తుందని తెలిపింది. నివాస వాణిజ్య విభాగాలలో బలమైన కొనుగోలుదారుల ఆసక్తితో కార్యక్రమం అద్భుతమైన స్పందన పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు ముఖ్యంగా దేశవ్యాప్తంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కంటెంట్ క్రియేటర్లు పాల్గొన్న ప్యానెల్ చర్చ అని పేర్కొన్నారు. ప్యానెల్ తీర్మానం ప్రకారం రియల్ ఎస్టేట్ వృద్ధి అభివృద్ధి పరంగా రాబోయే దశాబ్దం హైదరాబాద్‌కు చెందుతుందని, దీనికి నగరంలోని బలమైన వ్యవసాయ స్ఫూర్తి, పెరుగుతున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఉపాధి, డిమాండ్‌ను సృష్టించడం, గణనీయమైన వాణిజ్య రియల్ ఎస్టేట్ అభివృద్ధి (2025-26లో 12-14 మిలియన్ చదరపు అడుగులు), 1,000 చదరపు అడుగుల నుండి 16,000 చదరపు అడుగుల వరకు విభిన్న గృహ ఎంపికలు, మౌలిక సదుపాయాల పెట్టుబడితో చురుకైన పాలన ఊతం అందిస్తాయని తెలిపారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, అద్భుతమైన ఆహారం విస్తారమైన ఆర్థిక అవకాశాలతో హైదరాబాద్ భారతదేశంలో అత్యంత దృఢమైన భవిష్యత్ దృష్టితో కూడిన రియల్ ఎస్టేట్ మార్కెట్‌లలో ఒకటిగా దృఢంగా స్థిరపడి, అందరినీ తమ శాశ్వత నివాసంగా మార్చుకోవడానికి ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. నగర రియల్ ఎస్టేట్‌లో అనేక ఎంపికలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో, గృహ కొనుగోలుదారులు రేరా ఆమోదిత ప్రాజెక్టులను మాత్రమే విశ్వసించాలని ప్రీ-లాంచ్ అమ్మకాల డిస్కౌంట్లకు ఆకర్షితులు కాకూడదని ఆయన కోరారు. బి. జగన్నాథ రావు, అధ్యక్షుడు-ఎలెక్ట్, క్రెడాయ్ హైదరాబాద్ మాట్లాడుతూ, ప్రాపర్టీ షోలో జరిగిన ఆకర్షణీయ సంభాషణలు గత దశాబ్దంలో నగరంలో 5-6 రెట్ల విలువ పెరుగుదలను హైలైట్ చేశాయని అన్నారు. నేడు హైదరాబాద్ నగరం అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, అద్భుతమైన కెరీర్ అవకాశాలు గొప్ప జీవనశైలిని కలిగి ఉండి, శాశ్వతంగా స్థిరపడటానికి అనువైన గమ్యస్థానంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రాపర్టీ షోలో వచ్చిన అనేక విచారణలు, షెడ్యూల్డ్ సైట్ విజిట్ల ద్వారా మరింత మంది హైదరాబాద్‌లో శాశ్వతంగా స్థిరపడడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టమవుతోందని ఆయన వివరించారు. క్రాంతి కిరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, క్రెడాయ్ హైదరాబాద్ మాట్లాడుతూ, నేడు వర్కింగ్ కపుల్స్ తమ కలల ఇంటిని కొనుగోలు చేయడానికి తమ ఆదాయాలను పూల్ చేస్తున్నారని అన్నారు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గృహ కొనుగోలుదారుల ఆకాంక్షలను తీర్చడానికి రూపొందించిన గృహాలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి వర్గం కస్టమర్లకు నగరంలో వారి ఎంపిక చేసుకునే ఇల్లు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాపర్టీ షో నగరంలో శాశ్వతంగా స్థిరపడాలనే గృహ కొనుగోలుదారుల ఆసక్తిని హైలైట్ చేసిందని ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మరియు సీనియర్ మంత్రుల సందర్శనలతో పాటు పరిశ్రమ మరియు పట్టణ అభివృద్ధి అంశాలపై ప్యానెల్ చర్చలతో ప్రాపర్టీ షో మరింత బలోపేతం చేయబడిందని, ఇది హైదరాబాద్ దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలపై కొనుగోలుదారుల విశ్వాసాన్ని బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.



# గెలుపు, ఓటములు ఎలా ఉన్నా నిలబడటం ముఖ్యం

**జనసేన ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆర్కేసాగర్**

**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం) :** జనసేన పార్టీ ఏర్పాటుకు ముఖ్య కారణం యువత అని జనసేన ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆర్కేసాగర్ అన్నారు. ఆదివారం రోజున 24డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బేతి మహేందర్ రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడానికి కరీంనగర్ వచ్చిన సాగర్ మొదటగా విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, మొదటి నుండి నన్ను నడిపించిన పవన్ కళ్యాణ్ నాకు ఆదర్శం మొదటి సారి తెలంగాణ లో మునిసిపల్ ఎన్నికల లో జనసేన పార్టీ పోటీచేస్తున్నాం. గెలుపు, ఓటములు ఎలా ఉన్నా నిలబడటం ముఖ్యం తెలంగాణ ప్రజలు, ఉద్యమం అన్న పవన్ కళ్యాణ్ కు ఇష్టం. రాష్ట్రము విడిపోయిన తరువాత ఏమి మాట్లాడలేదు, నీళ్లు నియామకాలు కొన్న కుటుంబాలు మాత్రమే అనుభవించాయి, తెలంగాణ లో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉన్నది, జనసేనను అన్ని పార్టీలకు దీటుగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణ ప్రజలు పార్టీ అభివృద్ధి ని కొరకుట్టున్నారు. తెలంగాణ కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక లో బిఆర్ఎస్ జాతీయ రాజకీయల వైపు వెళ్లిందో, జనసేన కుడా అవైపు పయనిస్తుందని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల లో మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్నాడు. అందరివాడు ఎవరు మనతో ఉంటారో. ప్రజా సమస్యలు తీర్చే నాయకున్ని గెలిపించండి, అని కోరారు.ఎవరు ఉన్నంత స్థాయి లో ఉండం ముఖ్యం కాదు వ్యక్తి ముఖ్యం అన్నారు. మళ్ళీ కరీంనగర్ వస్తుంటాను రాజకీయం లోకి ప్రవేశం వస్తాను అనుకోలేదు, కరీంనగర్ అంటే గుండె దర్యం. మా అభ్యర్థులు మీ నమ్మకాన్ని వమ్ము చేయరు. జెనసేన అభ్యర్థులను గెలిపించండి అని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి రాజిరెడ్డి, జనార్దన్, కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పోలింగ్
# ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం) :** మున్సిపాలిటీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి మున్సిపల్ కార్యాలయం, కొత్తకోట ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ సరళిని పరిశీలించి విధుల్లో ఉన్న అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చే ఓటర్ల తో తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన వారి వివరాలను ఓటరు జాబితాలో స్పష్టంగా మార్క్ చేయాలన్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం తప్పనిసరిగా సిరా చుక్కను పెట్టాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరగాలని, ఇందుకోసం ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ముగిసిన అనంతరం, నమోదైన ఓట్ల వివరాలను సంబంధిత అభ్యర్థులకు లేదా వారి ఏజెంట్లకు తెలియజేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 8 (నినాదం) :** స్నేహం అనేది ఓ మధురమైన మరుపు రానిది అలాంటి స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ హోటల్లో 2004బి 2007 బ్యాచ్ కు చెందిన శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా ఆనాటి అధ్యాపకులు రమేష్, జీవీ, వెంకటరమణ, రవి, ధనుంజనచారి లను ఘనంగా సన్మానించుకున్నారు. 19 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరికి ఒకరు సెల్ఫీలు దిగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. అనంతరం తమకు విద్యార్థులు నేర్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

**చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్**

**ఇచ్చిన హామీలను నెరవేర్చని అసమర్థులు**

**ఆడబిడ్డ మోత్కూరి దుర్గమ్మను భారీ మెజారిటీతో గెలిపించండి: మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి**



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 8 (నినాదం) :** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అంటే ఏంటో చూపించమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగిపోయారని



కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. అరెస్టులు ఎంక్వయిరీ కమిషన్ లతో ఇబ్బంది పెడితే తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అరెస్టులపై ఉన్న శ్రద్ధ పరిపాలనపై పెడితే బాగుంటుందని విమర్శించారు.మన తెలంగాణ ఆడపడుచు మోత్కూరి దుర్గమ్మను వార్డు ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## సాంస్కృతిక కళా వైభవాన్ని చాటిన
# అల్ఫోర్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం) :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిని అమలుపరిచే విధంగా ప్రోత్సాహం అందించాలని ప్రముఖ నేపథ్య గాయని అదితీ భవరాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో విహారి పేరుతో వైభవంగా నిర్వహించి నటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి వేడుకలను అట్టహాసంగా విద్యార్థుల కేరింతల మధ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను క్రమంగా ఏకాగ్రతతో సాధన చేసి పట్టు సాధించి వివిధ పోటీ పరీక్షలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేయాలని తద్వారా తల్లిదండ్రులు ఏర్పరచుకున్న లక్ష్యాలను నెరవేర్చడమే కాకుండా సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని చెప్పారు. మన భారతదేశం అభివృద్ధి వైపు శరవేగంగా పయనించడమే కాకుండా ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ప్రత్యేకంగా యువకులకు చాలా ఉపాధి అవకా శాలు కల్పించడం జరుగుతుందని అందుకుగాను యువత చదువు పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధమై విజయాలను నమోదు చేయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్న విద్యా విధానాలు చాలా ప్రశంసనీయమని ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ స్థానాలలో స్థిరపరిచారని కొనియాడుతూ నరేందర్ రెడ్డి యొక్క కృషి తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దోహదపడుతుందని ప్రశంసించారు. విద్యాసంస్థలు అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొనాలని, ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలని సూచిస్తూ విద్యార్థులు బాధ్యతయుతంగా మెదలాలని నైతిక విలువల పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా అమలుపరచాలని తద్వారా వారికి సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దిడ్డి కోమల గెలుపు అభివృద్ధికి మలుపు..

**అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి బాట వేద్దాం**

**26వ వార్డు ప్రచారంలో తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి**

**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దిడ్డి కోమల తన ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు ప్రవీణ్ రెడ్డి కోమలతో కలిసి ప్రచారన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి కోమల మాట్లాడుతూ గతంలో 26వ వార్డు కౌన్సిలర్ గా పని చేసిన తన కుమారుడు దిడ్డి రామ్మోహన్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించా లని కోరారు. ఇంటింటికి వెళ్లి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.

**అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి బాటలు వేద్దాం**

26 వ వార్డు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి గెలవాలని అప్పుడే వారు అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి అన్నారు. గతంలో దిడ్డి రాము చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని అధికార పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి సాధ్యమని సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని ఆయన తెలిపారు. కోమల అమ్మ గెలుపు అభివృద్ధికి మలుపు అని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గడ్డం దీక్షిత్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ దేవునూరి వినయ్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి ఏడు గుంటల భూమి విరాళం..

**భూ దాత స్రవంతిని అభినందించిన విలాసాగర్ గ్రామస్తులు**

**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం కోసం గ్రామం నడిబొడ్డున ఉన్న సుమారు ఏడు గంటల స్థలాన్ని దానం చేసిన రేగుళ్ల స్రవంతి శంకర్రావు దంపతులు. ఒకప్పుడు విలాసాగర్ గ్రామ దొరగా పేరుపొందిన రామ్ గోపాల్ రావు వారసురాలు స్రవంతి శంకర్రావు దంపతులు నూతన ఆలయ నిర్మాణం కోసం గ్రామస్తులు స్థలం కావాలని కోరడంతో లేదు అనకుండా ఏడు గంటల స్థలాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి తోడ్పాటు అందించిన ఆ దంపతులకు విలాసాగర్ గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ మాజీ సర్పంచ్ తిప్పారపు బాబురావు తోపాటు పాలకవర్గం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# రోగాల ఇసుక ర్యాంపులు

**లారీల వలన ప్రమాదాలు.. జబ్బులు**

**దుమ్ము దూళితో జనం ఉక్కిరిబిక్కిరి**

**కనీసం రోడ్లు తడిపించని కాంట్రాక్టర్లు**

**జనం ఘోష పట్టించుకోని అధికారులు**

" ఎంకిపెళ్ళి సుబ్బిచావుకి వచ్చిందన్నట్లు ప్రభుత్వానికి, రైజింగ్ కాంట్రాక్టర్లకు, ఇసుక ర్యాంపు సొసైటీలకు, అధిక ఆదాయం ఇస్తున్న ఇసుక ర్యాంపులు ప్రజలకు మాత్రం రోగాలు తెస్తున్నాయి. ఇసుక ర్యాంపులు ఉన్న ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రతిరోజు ర్యాంపులకు వచ్చిపోయే లారీల వలన దుమ్ము ధూళితో జనం ఉక్కిరిబిక్కిరై రోగాలబారిన పడుతున్నారు. మరోవైపు పైర్లు పాడవుతున్నాయి. ఇసుక తీయడంవల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఇంకోవైపు ఇసుక లారీల అతివేగం ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. ఇక లారీల ట్రాఫిక్ జామ్‌తో భద్రాచలం - చర్ల రూట్‌లో గంటల కొద్దీ ప్రజలు పడుతున్న నరకయాతన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాసుల యాస తప్ప కాంట్రాక్టర్లకి, ప్రభుత్వానికి జనం బాధలు కనీసం పట్టడం లేదు. ఎంతచెప్పినా మారని పాలకుల, అధికారుల తీరుపై న్యాయం కోరుతూ కోర్టుమెట్లు ఎక్కడానికి పలువురు సిద్ధం అవుతున్నారు. "

*- ఏజెన్సీ ప్రతినిధి (భద్రాద్రి కొత్తగూడెం), నినాదం:*





బాబోయ్... ఇసుక ర్యాంపులు మాకొద్దు. ఆదాయం కంటె మాకు ఆరోగ్యం ముఖ్యం. బతికుంటే బలుసాకు అయినా తింటాం. కానీ రోగాలు కొనితెస్తున్న ఇసుక ర్యాంపులు మాత్రం మాకు వద్దే వద్దు. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, మణుగూరు ప్రాంతాల ప్రజల ప్రధానమైన డిమాండ్. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. అలాంటి ఆరోగ్యాన్ని ఇసుక ర్యాంపులు హరించి వేస్తున్నాయని ప్రజలు గగ్గోల పెడుతున్నారు. ఇంతకుముందు ఎలాంటి పొల్యూషన్‌లేని అటవీప్రాంతాలు గోదావరి తీరంలోని ఇసుక ర్యాంపుల వలన డస్ట్ అలర్జీస్ ఏరియాలుగా మారిపోయాయి.

దుమ్ము, ధూళి పీల్చడం వల్ల దగ్గు, ఆస్తమా (ఉబ్బసం), బ్రాంకైటిస్ (గొంతువాపు), సీఓపీడీ (జ్వూణ) వంటి శ్వాసకోశ వ్యాధులు, అలసట, ఊపిరి ఆడకపోవడం వంటివి సంభవిస్తాయని, ఊపిరితిత్తులకు, గుండెకు ఎంతో హానికరమని, వీటి వల్ల దీర్ఘకాలంలో ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతిని, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్ కూడా రావొచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇసుక ర్యాంపులు ఉన్న ప్రాంతాల్లో ఇటీవల ఈ తరహా వ్యాధులు, తద్వారా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ తరహా మరణాలు ప్రభుత్వంతో రైజింగ్ కాంట్రాక్టర్లు ఇసుక ర్యాంపుల కమిటీలు కలిసి చేస్తున్న పరోక్ష హత్యలని జనం బాహాటంగా విమర్శిస్తున్నారు.

**కనీసం రోడ్లు తడిపించని కాంట్రాక్టర్లు**

ఇసుక ర్యాంపుల కమిటీలకు, రైజింగ్ కాంట్రాక్టర్లకి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. ఇది చర్ల పట్టణ ప్రజలు బహిరంగంగా చేస్తున్న విమర్శ. రోజు వందల కొద్దీ ఇసుక లారీలు తిరగడం వలన లేస్తున్న దుమ్ము ధూళితో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఫలితంగా రోగాలబారిన పడుతున్నారు. చర్లలో రోడ్ల ప్రక్కన దుకాణాలు అన్నీ దుమ్ము కొట్టుక పోతున్నాయని వ్యాపారులు గగ్గోల పెడుతున్నారు. దుమ్ము దులపడానికే రోజంతా సరిపోతోందని వ్యాపారులు వాపోతున్నారు. కనీసం దుమ్ము లేవకుండా రోడ్లు అయినా తడిపించాలని చర్ల పట్టణ ప్రజలు మొత్తుకుంటున్నా రైజింగ్ కాంట్రాక్టర్లకి పట్టినట్లుగా లేదు. కనీసం చర్ల టౌన్‌లో పడిన గోతులు అయినా పూడ్పించమని ప్రజలు మొరబెడుతున్నారు. అధికారులు సైతం ఇసుక కాంట్రాక్టర్లకి చెప్పలేని పరిస్థితి.

**న్యాయం కోసం కోర్టులకు...**

ఇసుక ర్యాంపుల వలన గోదావరి ప్రాంత గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న కష్టనష్టాలు, వాటితోపాటు ప్రాణాలు తీస్తున్న రోగాల గురించి రైజింగ్ కాంట్రాక్టర్లుగానీ, ప్రభుత్వ అధికారులుగానీ పట్టించుకొని పరిష్కారం కనుగొనే స్థితిలో లేకపోవడంతో ప్రజారోగ్యం దృష్ట్యా న్యాయం కోసం పలువురు కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధమౌతున్నారు. ఇసుక ర్యాంపుల సమస్యలపై మీడియాలో వార్తలు వచ్చినా జిల్లా స్థాయి అధికారులు స్పందించే పరిస్థితి లేదు. ఇసుక ర్యాంపుల విషయంలో నెగెటివ్ వార్తలను లేదా పిర్యాదులను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పి హైదరాబాద్ నుంచి మండలాల వరకు సంబంధిత అధికారులను ప్రభుత్వమే సైలెంట్ మోడ్‌లో పెట్టినట్లుగా కొందరు రైజింగ్ కాంట్రాక్టర్లే బహిరంగంగా చెప్పుకోవడం గమనార్హం. ఏం రాస్తారో రాసుకోండి. అసలు మీ వార్తలు చదివేది, వాటి గురించి పట్టించుకునేది ఎవరనేది రైజింగ్ కాంట్రాక్టర్ల వ్యాఖ్యలు. ఈ ధీమాకి కారణం తెలియాలి. అధికార యంత్రాంగపు నిర్లక్ష్యం నేపథ్యంలో న్యాయస్థానాలు తప్ప తమకు ఎవరూ న్యాయం చేయలేరనే భావనతో ఆదివాసీ, దళిత సంఘాలు, సామాజిక శ్రేయోభిలాషులు కోర్టులకు వెళ్ళేందుకు రెడీ అయ్యారు. ప్రభుత్వ ఆదాయం కంటె ప్రజల ఆరోగ్యం ముఖ్యమని దుమ్ము ధూళి వెదజల్లుతున్న ఇసుక ర్యాంపులను ప్రజారోగ్యం దృష్ట్యా నిలుపుదల చేయాలని కోరుతూ ఒకటీ రెండు రోజుల్లోనే కొందరు కోర్టు మెట్లు ఎక్కేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మరికొందరు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపడానికి రెడీ అవుతున్నారు.

# ప్రజల చూపు గంట్ల గౌతమ్ రెడ్డి వైపు

**గెలుపు దిశగా దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి**



**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 08(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లోని 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి వైపు ప్రజలు ఆసక్తిగా కదులుతూ గెలుపులో భాగస్వామ్యం అవుతున్నారు. 12వ వార్డులోని ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎయిర్ కండిషనర్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు స్వతంత్ర అభ్యర్థికి హామీ ఇస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజల వైపు అడుగులు వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి గౌతమ్ రెడ్డికి ప్రజలు వెన్నంటే ఉంటామని, అధిక మెజార్టీతో గెలిపించుకుంటామంటున్నారు. వార్డు సమస్యలను తెలుసుకుంటూ ప్రజలలో ఒక్కరే చొచ్చుకుపోతున్నారు. పార్టీలకు అతీతంగా గతంలో ఏ పార్టీ చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తర్వాత 12వ వార్డు అభివృద్ధికై నిత్యం శ్రమిస్తానని గంట్ల గౌతమ్ రెడ్డి అన్నారు. యువత చూపు స్వతంత్ర అభ్యర్థి గౌతమ్ వైపే ఉండడంతో గెలుపు సునయాసంగా మారిపోయింది.

# నిరంతర శ్రమతో ఎదిగిన రాధాకృష్ణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 08(నినాదం):** ఆదివారం కుకట్‌పల్లిలో నిర్వహించిన ఒక ప్రైవేట్ సమావేశంలో, చికాగో కేంద్రంగా సీమన్స్ సంస్థలో పనిచేస్తున్న ఎన్ఆర్ఐ ఐటీ ప్రొఫెషనల్ శ్రీ రాధాకృష్ణ యాదవ్ గారికి 2026 హైదరాబాద్ జిల్లా డైరీని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి ఎన్నో కష్టాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని, గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో నిరంతరం శ్రమిస్తూ అమెరికా స్థాయికి ఎదిగిన రాధాకృష్ణ యాదవ్ గారి ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగితే అనేక విజయాలు సాధించగలరని తెలిపారు. దాసరి కిష్టప్ప. దాసరి సురేందర్ యాదవ్. సాగర్. ఈశ్వర్ రెడ్డి. పవన్ కుమార్ గౌడ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ప్రత్యార్థులకు సెగ పుట్టిస్తున్న స్వతంత్ర అభ్యర్థి

**గెలుపు ధీమాతో ప్రచారంలో హోరెత్తిస్తున్న ఫుట్‌బాల్ గుర్తు**





**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 08(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలోని 8వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి బానోత్ వెంకన్న ఝూన్సీ నాయక్ కే తండా ప్రజలు మద్దతు తెలుపుతూ, వెన్నంటే ఉంటూ గెలుపు ఖాయం అనే ధీమను ఇస్తున్నారు. 8 వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి ఝూన్సీ వెంకన్న ను గెలిపించుకుంటనే వార్డు అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఉంటూ ఎమ్మెల్యే గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన బానోత్ ఝూన్సీ వెంకన్న నాయక్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకుండా, ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే, ప్రజల కోసం పోరాడడానికి సిద్ధమైన స్వతంత్ర అభ్యర్థి ఫుట్ బాల్ కు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఊరు వాడ ఏకమై ప్రచారంలో దూసుకుపోతున్నారు.

**గెలుపు బాటలో స్వతంత్ర అభ్యర్థి**

ప్రజాసేవ చేయడానికి అతి చిన్న వయసులో ముందుకు వచ్చిన స్వతంత్ర అభ్యర్థి బానోత్ ఝూన్సీ వెంకన్నను గెలిపించడానికి, ఊరు వాడు అంత ఏకమై ప్రచారంలో సైనికుల కదులుతున్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరు

**బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి**

**రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు**





**డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 08(నినాదం):** బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకై మరిపెడ మున్సిపాలిటీలోని 7 వ వార్డ్ అభ్యర్థి గుగులోత్ శోభారాణి గెలుపు కోసం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి భయంతో ప్రజలను భయపెట్టి, మాయ మాటలు చెప్పి గెలవాలనే ఆలోచనలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయం చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రశ్నించే వారిని బెదిరిస్తూ, ఎన్నికలు ఇచ్చిన హామీని పక్కన పెట్టి భజన రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఓటర్లు గమనించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయకుండా, ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తప్ప, రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రజలకు 420 హామీలను ఇచ్చి, ఆరు గ్యారెంటీలను 100 రోజుల పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి ఏ యొక్క హామీలను నెరవేర్చకుండా మాయ మాటల పేరుతో పబ్బం గడుపుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సాగునీరు, రైతుబంధు ఇచ్చి ఆదుకున్న ఏకైక నాయకుడు మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టులను అందజేసి ఆడపిల్లలకు మేనమామ అయ్యారన్నారు. పేద ప్రజల పరిస్థితులను చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా మార్చారన్నారు. 8 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ శిరీష నరేష్ నాయక్ గెలుపుకే ర్యాలీ నిర్వహించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 11 వ వార్డ్ అభ్యర్థి చదువుకున్న యువతీ యువకులు రాజకీయాల్లో రావాలనే ఆసక్తితో సత్యవతి యుగంధర్ వార్డులలో ప్రతి ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ ఇంటి ఆడబిడ్డగా వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. వార్డ్ ఇన్చార్జులు మంద వెంకన్న, పరశురాములు, సైదులు, డీలర్ వెంకన్న, రవి వార్డులలో తిరుగుతూ సత్యవతి యుగంధర్ గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు మాజీ జెడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ శంకర్, మాజీ వార్డు కౌన్సిలర్ వూరుకొండ శ్రీనివాస్, మాలి బాలాజీ, జి ఎన్ రెడ్డి, సతీష్, మాలి ప్రతాప్, మాలి రాంసింగ్, బాచి, అబ్బయ్య, గోరెమియా, గోపి, రూప్ల, బాల, భీమా, లతీప్, పేపర్ శ్రీను, గందసిరి కృష్ణ, వీరాస్వామి, రాంపల్లి రవి, అజ్మీరా నారాయణ నాయక్ మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పదో వార్డులో బీఆర్ఎస్ గెలుపు ఖాయం..**

మరిపెడ మున్సిపాలిటీ లోని పదవ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బేబీ శ్రీ రవి గెలుపు ఖాయమైనట్టు తండావాసులు అందరూ ఏకమై ప్రచారంలో సైనికులాగా దూసుకుపోతున్నారు. యువకుడు చదువుకున్న వారు వాడు అభివృద్ధి చేసే సత్తా ఉన్న అభ్యర్థి కావున ప్రజలు ఏకమై చెప్పు దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతి ఇంటింటి, వాడ వాడ తిరుగుతూ గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ హత్తిరాం నాయక్, వార్డ్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఆర్ఎస్ ముళ్లె..!


## జగిత్యాల ఎల్.రమణ శల్య సారధ్యం..!

**గెలుపు అభ్యర్థులకు ఆర్థిక ఆంక్షలు**

**ఎమ్మెల్యే వర్గానికి మేలు చేసే ప్రయత్నం**

**పురపోరు వేళ బయటపడ్డ విభేదాలు**

**ముఖం చాటేసిన జిల్లా అధ్యక్షులు**





**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 08(నినాదం):** కర్ణుని సావుకు అనేక కారణాలు అన్నట్లు.. బీఆర్ఎస్ పతనానికి లెక్కలేని సాక్షాలు.. అధికారం కోల్పోయి అధోగతిపాలైన టిఆర్ఎస్ పార్టీ ఇంకా శల్య సారధ్యంలోనే నడుస్తుంది. మేము పార్టీలో చేరుతామని ఎప్పుడూ బ్రతిమాడలేదు. ఈటల రాజేందర్ ఎగ్జిట్ తర్వాత బీసీ నాయకుని కోసం వెంటపడి నన్ను చేర్చుకున్నారు. నేను రేవంత్ లాంటి వారిని సీఎం చేసిన అనుభవం ఉంది. విభేదించినట్లు తెలుస్తుంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. ఎమ్మెల్సీ రమణ స్కూల్ మెట్లు జానీ జిగ్రీ దోస్తులు. జగిత్యాల రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక మూలాలను ఎల్ రమణకు అప్పగించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ అధిష్టానం సెల్యుని చేతికి కారునుని రథసారథ్యం అప్పగించినట్లు జగిత్యాల మున్సిపాలిటీలో రమణ ఆర్థిక మూలాలు సర్దడంలో వివాదం విభేదాలు తీవ్రస్థాయిలో పొడుస్తున్నాయి. రాయికల్ జగిత్యాల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే అభ్యర్థులకు అణువుగా బీఆర్ఎస్ గెలుపు అభ్యర్థులను అడుగడుగున నిలువరింప చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మేలు చేకూర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ పంపిన ఆర్థిక మూలాలను కూడా త్యాగం చేస్తున్నట్లు జగిత్యాల రాయికల్ టిఆర్ఎస్ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నియోజకవర్గ ఇన్చార్జి దావసంత ఎమ్మెల్సీ ఎల్ రమణను కలిసి అభ్యర్థులకు ఎవరికి ఎంత ఖర్చు చేయాలో నిర్ణయం తీసుకోవాల్సిఉంది. కానీ ఓటమి అంచున ఉన్న అభ్యర్థులకు ఆర్థిక మూలాలు ఖర్చు పెట్టడంతో పాటు గెలుపు అభ్యర్థులకు ఆంక్షలు విధిస్తూ ఆర్థిక మూలాలు సర్దడంలో ముఖం చాటేస్తున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల రాయికల్ మున్సిపల్ అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ అధిష్టానం దాదాపు రూ 30 లక్షలకు పైగా ఆర్థిక మూలాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ ద్వారా పంపినట్లు సమాచారం. ఈ ఖర్చును జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్రావు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తో కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఒత్తిడి మేరకు ఈ నగదు బదిలీని సామర్థ్యం లేని అభ్యర్థులను ఎంపిక చేసి ఇచ్చినట్లు తెలుస్తుంది. అలాగే రాయికల్ లో ఉన్న కాంగ్రెస్ కౌన్సిల్ అభ్యర్థులకు పండింగ్ చేసినట్లు సైతం ఆరోపణలు తీవ్రస్థాయి ప్రచారంలో ఉన్నాయి. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికలవేళ ఈ పైసల లొల్లి బీఆర్ఎస్ పార్టీని మరింత ప్రతిష్ట పాలు చేసే విధంగా ఉందనేది వాస్తవం.

# సమిష్టిగా కదులుతూ గెలుపు దిశగా అడుగులు

**తండాలు ఏకమై గెలుపులో భాగస్వాములై..**

**రాజకీయ అనుభవజ్ఞుడు 8వ వార్డ్**

**కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి**

**యువత చూపు- ప్రగతి శ్రీపాల్ రెడ్డి వైపు**



**డోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 08(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీలోని 8వ వార్డు కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకగా మారింది. వార్డు అభివృద్ధి అతనితోనే సాధ్యమని తండా, ఊరు ఏకమై గెలుపు ప్రచారంలో సైన్యంలా తిరుగుతున్నారు. వార్డు అభివృద్ధి వారితోనే సాధ్యమవుతుందని ధీమతో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మద్దతుగా యువత చేరడంతో దాదాపుగా గెలుపు ఖాయం అయింది. ప్రతి వార్డు, వార్డు తిరుగుతూ కాంగ్రెస్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని యువత, వార్డు ప్రజలు శపథం పూనుకొని గెలుపు బాటలో అడుగులు వేస్తున్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు అలవాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి బిక్షపతి, టీచర్ వెంకన్న, కారంపూడి ఉపేందర్, చెన్నూరి మహేష్, యువత, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# మా ఓటు అలివేలు చంటి బాబుకే..





**తెగేసి చెబుతున్న వార్డు ప్రజలు**

**అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న మహిళలు**

**వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరుతున్న యువత**


**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం) :** ఈసారి మా ఓటు 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎలుగూరి అలివేలు చంటి బాబుకే వేస్తామని వార్డు ప్రజలు తెగేసి చెబుతున్నారు. ఎనిమిదవ రోజు ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలు అడుగడుగునా ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ఆమె ప్రచార శైలిని చూస్తే విజయోత్సవ ర్యాలీని తలపిస్తుంది ఆదివారం వివిధ పార్టీల నుండి 50 మంది యువత ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకే యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలలో స్పష్టమైన అవగాహన ఉండడంతో అది తమకు అనుకూలంగా మారుతుందని పేర్కొన్నారు.

**పెరుగుతున్న మహిళల మద్దతు..**

ప్రచారంలో భాగంగా ప్రతి మహిళలకు కుంకుమ బొట్టు పెడుతూ తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మహిళల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని గతంలో తాము చేసిన అభివృద్ధిని స్మరిస్తూ మరో మారు అవకాశం కల్పిస్తామని తెగేసి చెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు.

# ఓరుగల్లు వీరవనితలు ఆలోచించి ఓటు వేయాలి

**• బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నర్సంపేట, ఫిబ్రవరి 8 (నినాదం):** నర్సంపేట అంటేనే పోరాటల గడ్డ ఉద్యమాల అడ్డా , మున్సిపల్ ఎన్నికల్లో ఓరుగల్లు వీరవనితలు ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం నర్సంపేటలో వరంగల్ రోడ్డు కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు జరిగిన రోడ్డు షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంబేడ్కర్ కూడలిలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో నర్సంపేటకు ప్రత్యేక స్థానం ఉందని, రాష్ట్రంలోనే అతిపెద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఇక్కడే ఉందని తెలిపారు. ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నాం. హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ కు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తులం బంగారం ఇస్తాన్నన్నారు... రాలె. 4000 పెన్షన్ ఇస్తాన్నన్నారు .. రాలె.. బతుకమ్మ చీర రాలె , రంజాన్ తోఫా రాలె, సకాలంలో రైతులకు యూరియా రాలె ,డిసెంబర్ లో ఇవ్వవలసిన రైతు బందు ఫిబ్రవరి వచ్చిన రైతు బంధు రాలె, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామిలేనన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి అని అభ్యర్థించారు. 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాల అని అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ఆయన తిరిగి సీఎం కావడం ఖాయమని అన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, మునిగాల వెంకటరెడ్డి ,రాయిడి రవీందర్ రెడ్డి , తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , నల్లా మనోహార్ రెడ్డి ,నాడెం శాంతికుమార్ ,బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,నాగెల్లి వెంకటనారయణ ,మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు తదితరులు ఉన్నారు.



# ఆరోగ్య భారత్ కల సాకారమయ్యేనా?

### కార్పొరేట్ కోరల్లో సామాన్యుడి ప్రాణం!

### ప్రభుత్వ నియంత్రణ వైఫల్యమా?

**భారతదేశం నేడు ఒక విచిత్రమైన సంధి కాలంలో ఉంది. ఒకవైపు ప్రపంచ ఆర్థిక వేదికలపై అగ్రగామిగా వెలుగుతున్నామన్న ఆత్మవిశ్వాసం, మరోవైపు దేశంలోని సామాన్యుడికి కనీస వైద్యం అందించలేకపోతున్నామన్న చేదు నిజం మనల్ని నిరంతరం వెంటాడుతున్నాయి. 2047 నాటికి 'వికసిత భారత్' అంటూ మనం వేసుకుంటున్న రంగుల చిత్రంలో ఆరోగ్య రంగం అనే పునాది మాత్రం బీటలు వారుతూనే ఉంది. ఇటీవల 'లాన్సెట్ కమిషన్' వంటి అంతర్జాతీయ వేదికలు వెల్లడిస్తున్న వాస్తవాలు మనల్ని ఒకటే ప్రశ్నిస్తున్నాయి:**

ఎడిటోరియల్

మనం నిర్మిస్తున్న ఆరోగ్య వ్యవస్థ నిన్నటి రోగాల కోసం సిద్ధం చేసిన కాలం చెల్లిన నమూనానా లేక రేపటి తరం అవసరాలను తీర్చే ఆధునిక వ్యవస్థా? ఆర్భాటపు ప్రకటనలు, అంకెలా గారడీ మధ్య సామాన్యుడి ప్రాణం ఇంకా గాలిలోనే దీపమై మిగిలిపోతోంది. ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న గణాంకాలకు, క్షేత్రస్థాయిలో రోగి అనుభవిస్తున్న నరకానికి మధ్య అగాధం నానాటికీ పెరుగుతోంది. గత ఎనిమిదేళ్లుగా 'ఆయుష్మాన్ భారత్' పేరుతో మనం ఒక మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నాం. పది కోట్లకు పైగా ఉచిత చికిత్సలు, రెండు లక్షల కోట్ల రూపాయల ప్రజల సొమ్ము ఆదా అంటూ ప్రభుత్వ గొంతులు వినిపిస్తున్న అంకెలు వినడానికి ఇంపుగానే ఉన్నాయి. కానీ, ఈ అంకెల వెనుక దాగున్న అసలు సిసలైన 'అయోమయం' అత్యంత భయంకరమైనది. చేతిలో బీమా కార్డు ఉన్నప్పటికీ, ఆసుపత్రి గడప తొక్కగానే రోగికి ఎదురయ్యే అవమానాలు, గంటల కొద్దీ నిరీక్షణ, అదనపు వసూళ్లు, పడకల కొరత మన వ్యవస్థాత్మక వైఫల్యానికి నిలువుటద్దం. పథకాల పరిధి పెరగడం గొప్ప విషయమే కావచ్చు, కానీ ఆ సేవల్లో నాణ్యత మచ్చుకైనా కనిపించకపోవడం అత్యంత దారుణం. గణంకాలతో గెలిచామని సంబరపడుతున్న పాలకులు, క్షేత్రస్థాయిలో ఉన్న రోగి ఆవేదనను వినలేకపోవడం శోచనీయం. కేవలం కార్డులు పంచడం వల్ల ఆరోగ్యం రాదు, ఆ కార్డుకు తగ్గ గౌరవం ఆసుపత్రిలో దొరికినప్పుడే ఆ పథకానికి సార్థకత చేకూరుతుంది.

మన ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద శాపం దాని 'ఆసుపత్రి కేంద్రిత' ధోరణి. వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రికి వెళ్లే రోగిని ఒక వినియోగదారుడిలా చూసే కార్పొరేట్ సంస్కృతి మనల్ని పూర్తిగా ఆవహించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( పి హెచ్ సి) నేడు దిక్కులేని దీపాల్లా మారాయి. గ్రామాల్లో కనీసం జ్వరం వస్తే పారాసిటమాల్ ఇచ్చే నాథుడు లేక, గర్భిణీలు ప్రసవ వేదనతో కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సి రావడం మన ఆధునిక నాగరికతకే మచ్చ. నివారణే ప్రాధాన్యంగా ఉండాల్సిన వ్యవస్థ, కేవలం 'వ్యాపారమే' పరమావధిగా సాగుతోంది. నివారించగలిగే వ్యాధులకు కూడా వేల రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ మాఫియాను కట్టడి చేయడంలో ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు లేకపోవడం, మందుల కొరత వెన్నాడుతుండటం వంటి అంశాలు మనం ప్రాథమిక వైద్యాన్ని ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నామో చెబుతున్నాయి.

మరోవైపు, దేశంలో మారుతున్న వ్యాధుల సరళి మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అంటు వ్యాధులను జయించామని చంకలు గుద్దుకుంటున్న తరుణంలోనే, మధుమేహం, రక్తపోటు, గుండెపోటు వంటి జీవనశైలి వ్యాధులు ప్రతి ఇంటినీ పలకరిస్తున్నాయి. వీటికి కావాల్సింది మందుల షాపులు కాదు, నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ మరియు అవగాహన. కానీ మన దగ్గర అన్నీ 'ప్యాచ్‌వర్క్' పనులే. బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి కేటాయిస్తున్న అరకొర నిధులు మన ప్రాధాన్యతలను ఎగతాళి చేస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా జీడీపీలో ప్రజారోగ్య వ్యయం ఒక శాతం దగ్గరే కునారిల్లుతుండటం మన పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని ప్రజల ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తుంటే, మనం మాత్రం అంకెలను మారుస్తూ కాలం గడిపేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కంటే పథకాల ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోందనేది చేదు నిజం. డిజిటల్ హెల్త్ మిషన్, హెల్త్ ఐడీలంటూ మనం చేస్తున్న హడావుడి చూస్తుంటే, ఆకలితో ఉన్నవాడికి ఆధార్ కార్డు ఇచ్చినట్లుగా ఉంది. డేటా సేకరించడం వల్ల రోగి రోగం నయం కాదు. ఆ డేటా ఆధారంగా తక్షణమే అంబులెన్స్ అందేలా, ఆసుపత్రిలో బెడ్ దొరికేలా వ్యవస్థను పటిష్టం చేయాలి. కేవలం సాంకేతికతతో కాలం గడిపేయడం వల్ల ఒరిగేదేమీ లేదు. ప్రైవేట్ రంగం దోపిడీని అరికట్టలేని అశక్తత, ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిని మెరుగుపరచలేని నిర్లక్ష్యం మన ఆరోగ్య వ్యవస్థను అధోగతికి తొక్కుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు ఇచ్చే బిల్లులు సామాన్యుడి వెన్ను విరుస్తుంటే, ప్రభుత్వ నియంత్రణ సంస్థలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. కార్పొరేట్ శక్తుల లాభాపేక్ష ముందు సామాన్యుడి ప్రాణం బలికావాల్సిందేనా? ఇది పాలకుల వైఫల్యం కాదా?

ఇప్పటికైనా మేల్కోకపోతే, 2047 నాటికి మనం చూసేది వికసిత భారతాన్ని కాదు, రోగగ్రస్త భారతాన్ని. పథకాల కవరేజీ కంటే సేవల నాణ్యతపై, కాగితాల మీద సంతకాల కంటే క్షేత్రస్థాయి ఫలితాలపై దృష్టి పెట్టాలి. వికేంద్రీకరణ ద్వారా అధికారాలను కింది స్థాయికి బదిలీ చేయాలి. జిల్లా స్థాయిలోనే వైద్య సౌకర్యాలు మెరుగుపడాలి. ఆశా కార్యకర్తలను, స్థానిక సంస్థలను భాగస్వాములను చేస్తూ ఒక సమగ్ర మార్పును తీసుకురావాలి. అరకొర సంస్కరణలతో కాలం గడపడం మానేసి, వ్యవస్థను మూలాల నుండి ప్రక్షాళన చేయడమే నేటి అవసరం. లేదంటే, మనమంతా అద్భుతమైన అంకెల వెనుక అస్థిరమైన జీవితాలను గడుపుతూనే ఉండాలి. ఆరోగ్యకరమైన భారతం కేవలం నినాదాల వల్ల కాదు, నిబద్ధతతో కూడిన నిర్మాణాత్మక మార్పుల వల్లే సాధ్యమవుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రకటనల మోజు వీడి, ప్రజా ఆరోగ్యంపై వాస్తవిక పెట్టుబడులు పెట్టాలి

వెంక గారి భూమయ్య
సీనియర్
జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



### నారాయణపేట జిల్లా మక్తల్, నర్వ మండలాల ప్రజలకు

# ప్రాణాంతకంగా కిడ్నీ ఫెయిల్యూర్ సమస్య

### ప్రభుత్వం తక్షణమే ఉన్నత స్థాయి వైద్య నిపుణుల బృందంచే విచారణ జరిపించాలి

డా.ఎస్ తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానవ హక్కుల వేదిక, తెలంగాణ





**నారాయణపేట, ఫిబ్రవరి 8 (నినాదం):** నారాయణపేట జిల్లా మక్తల్, నర్వ మండలాల్లో వందలాదిగా పెరుగుతున్న కిడ్నీ ఫెయిల్యూర్ కేసుల వార్తల నేపథ్యంలో ఈ రెండు మండలాల్లో మానవ హక్కుల వేదిక ఆరుగురు సభ్యుల నిజనిర్ధారణ బృందం పర్యటించి బాధితులతోనూ, గ్రామస్తులతోనూ మాట్లాడి వివరాలు సేకరించింది. మక్తల్ మండలం మంతెన గోడు, ఎర్నాగునపల్లి, కాట్రేవ్ పల్లి గ్రామాలు, నర్వ మండలం రాయకోడ్, జక్కన్నపల్లి, పాతర్ చేడ్లలో కిడ్నీ ఫెయిల్యూర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒక్కొక్క గ్రామం నుండి కనీసం ఇద్దరు ముగ్గురు చొప్పున వారానికి రెండు లేదా మూడు సార్లు డయాలిసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. రెండువేల జనాభా లేని ఒక్క కాట్రేవ్ పల్లి గ్రామంలో కేవలం కిడ్నీ సమస్యలతో గత పదేళ్లలో కనీసం పదిమందికి పైగా చనిపోయారు. వీరెవరూ యాభై, అరవై ఏళ్ళు దాటి బ్రతకలేదు. ఇంకా డయాలిసిస్ చేయించుకుంటున్న వాళ్ళు ఐదుగురు ఉన్నారు. డయాలసిస్ కి చేరువలో కనీసం పదిహేను మంది ఉన్నారు. చుట్టు పక్కల గ్రామాల్లో కూడా పరిస్థితి విషమిస్తున్నది.

ఈ మండలంలో కిడ్నీ కేసులు విపరీతంగా పెరగడానికి కారణం వారు తాగుతున్న బోరు నీళ్లలో గానీ, వారు సాంప్రదాయంగా తాగుతున్న కల్లు క్రమంగా దారుణంగా కల్తీ కావటంలో గానీ ఉంది. కిడ్నీ వ్యాధుల బారిన పడ్డవాళ్ళు, డయాలసిస్ రోగులు ఆ రోజు నుండి తమ రోజువారి ఆదాయాన్ని కోల్పోయి ఇతరుల మీద డిపెండెంట్గా బ్రతకాల్సి వస్తుంది. వారికి సహాయంగా ఉండే కుటుంబ సభ్యులు రోజువారి పని కోల్పోతారు. అదనంగా, వారు తరచుగా చేయించుకునే రక్త పరీక్షలు, స్కానింగ్ ల ఖర్చు నెలకు 3 నుండి 4 వేల రూపాయలు దాటుతున్నాయి. మందుల ఖర్చులు కనీసం నాలుగు వేలు అవుతున్నాయి. ఆపైన ప్రైవేట్ డాక్టర్లను సంప్రదించడానికీ, డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరగటానికి అయ్యే ఖర్చు అధనం. ఇలా మొత్తంగా ఒక్క నెలకి కనీసం 10 నుండి 15 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ఈ ఖర్చు వారికి చాలా భారం. శాశ్వత వైద్యం లేని ఈ జబ్బుల బారిన పడ్డవాళ్ళు అర్ధాంతరంగానే చనిపోతారు.

ఒక పరిమిత ప్రాంతం నుండి ఇంత అసాధారణ స్థాయిలో కేసులు నమోదవుతున్నప్పుడు, అందుకుగల కారణాలను కనుక్కోవటం గానీ, ఈ సమస్యను శాస్త్రీయంగా ఎదుర్కొనే పనిని గానీ ప్రభుత్వం ఇంతవరకు ప్రారంభించ లేదు. డయాలిసిస్ రోగులకు నెలకు రెండువేల రూపాయలు ఇచ్చి, మక్తల్ మండల కేంద్రంలో ఒక డయాలిసిస్ కేంద్రం ప్రారంభించి చేతులు దులుపుకునే ధోరణే ఉంది.

ఈ ఆధునిక, నాగరిక కాలంలో ప్రభుత్వ ఈ వైఖరి అన్యాయమైనది, అంగీకరించలేనిది.

**మా డిమాండ్లు:**


1. ప్రభుత్వం వెంటనే ఒక ఉన్న స్థాయి వైద్య నిపుణుల బృందాన్ని ఈ మండలాలకు పంపించి సమస్య తీవ్రతకు గల కారణాలను శోధించాలి.
2. సమస్యకు కారణమయ్యే త్రాగు నీరు లేదా కల్తీ కల్లు సమస్యను ఆ ప్రాంతంలో లేకుండా చేయాలి.
3. మక్తల్, నర్వ మండల కేంద్రాల్లో కనీసం వారానికి రెండు సార్లు నెఫ్రాలజిస్టు వైద్యులను రోగులు సంప్రదించడానికి అందుబాటులో ఉంచాలి.
4. మక్తల్ మండల కేంద్రంలోని డయాలిసిస్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలి.
5. డయాలసిస్ రోగులందరికీ నెలకి 12,000 రూపాయల పెన్షన్ అందజేయాలి.

మా నిజనిర్ధారణ బృందంలో పాల్గొన్న సభ్యులు పాల్గొన్న వారు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వి దిలీప్, తాళ్ళ రోహిత్ మరియు సభ్యులు ఎం శ్రీధర్, వి వెంకట నారాయణ మరియు బొల్లి ఆదం రాజు.

# కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్ బాబు

## ఫిబ్రవరి 9... కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు జయంతి

**అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యా లు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటో తో చెప్పడం సాధ్యం. అంతటి శక్తి వంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫోటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం.**



బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగష్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయా గ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న అవిభక్త కరీంనగర్, నేటి జగిత్యాల జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు. బాల్యంలో రంగులు వేయ డం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు,


మంచి చిత్రకారుడు కావల్సి ఉండ గా, కుంచె నుండి కెమేరాకు మారడం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువు తున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రా లు పెక్కుమంది ప్రశంసలు అందు కొని రాజన్ లోని ఛాయాగ్రాహ కుడిని వెలికి తీసింది. హైదరా బాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహ కుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది. రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడ యి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దారు. ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయా చిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయా గ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు.

డిజిటల్ ఛాయా గ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్ రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భు తాలు చేశారు. తన కళా నైపుణ్యం తో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శిం చి, పలువురి ప్రశంసలందు కున్నారు. రాజన్ తీసిన నగ్న చిత్రా లలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠా లలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన Hasselblad-medium-format camera కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా Asahi Pentax నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ Canon 400D వాడే వాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందు లోని వ్యాకరణమే Composition, Color, Space, Form, Proper Exposure, Angle and Light అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయాగ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరాబాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళాకారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.



# నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపం బాబా ఆమ్టే

## (9 ఫిబ్రవరి "సామాజిక సేవకులు బాబా ఆమ్టే వర్ధంతి " సందర్భంగా)



**నిస్వార్థ సేవకు నిలువెత్తు సంతకం బాబా ఆమ్టే. భరతమాత ముద్దు బిడ్డ, చురుకైన సామాజిక కార్యకర్త, క్రియాశీల సంఘ సేవకులు, సంఘ సంస్కర్త, పర్యావరణ హితవరి, బడుగుల గిరి జనుల అభ్యున్నతి కాంక్షించిన ఆదర్శమూర్తి, పేదల పక్షపాతి, కుష్టురోగుల రోగుల పాలిట నరుడి రూపంలో ఉన్న నారాయణుడు అయిన బాబా ఆమ్టే తన 93 ఏండ్ల జీవితాన్ని ప్రజాసేవకు మాత్రమే అంకితం చేశారు.**

మహారాష్ట్ర హింగన్‌ఘాట్‌లో 26 డిసెంబర్ 1914న సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన మురళీధర్ దేవిదాస్ చిన్నపాటి నుండే అసమానతల భారత సమాజాన్ని అర్థం చేసుకున్నారు. బి. ఎ.తో పాడు ఎల్ఎల్బి పూర్తి చేసిన మురళీధరుడు వార్ధాలో కొంతకాలం న్యాయవాదిగా నాటి స్వాతంత్ర్య యోధుల పక్షాన నిలిచి కోర్టుల్లో వారికి న్యాయం అందే విధంగా తన అమూల్య సేవలు అందించారు. స్వాతంత్ర్య సమరంలో నేరుగా పాల్గొంటూనే గాంధీ సేవాగ్రామ్ ఆశ్రమంలో తన సేవలకు అందిస్తూ గాంధీ గారి అభిమానిగా, శిష్యులుగా మారిపోయి గాంధీయిజమ్‌ను ఒంటపట్టించుకున్నారు. ఖాళీ బట్టలను వాడుతూ, నూలు వడకడం నేర్చుకున్నారు.

**సంఘ సేవకుడిగా అందనంత ఎత్తుకు ఎదిగిన బాబా ఆమ్టే:**

ఒక రోజు తులసీరామ్ అనే కుష్టువ్యాధిగ్రస్తుడిని చూసి చలించిన ఆమ్టే, వారి పట్ల పౌరసమాజం చూపుతున్న చిన్నచూపు, అంటకుండా దూరంగా ఉంచడంతో పాటు సామాజిక నిరాదరణను చూసి నిరసించారు. కుష్టురోగుల పట్ల ఆదరణ, ఆత్మ విశ్వాసాలను నింపడానికి ముందురావడానికి పౌర సమాజాన్ని జాగృత పరచాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ



దిశగా పటిష్ట అడుగులు వేశారు. ఈ దిశలో ఆమ్టే ఒక నిర్ణయం తీసుకొని కుష్టురోగులతో కలిసి ఆశ్రమంలో జీవిస్తూనే వారి శ్రేయస్సు చూడడం, వైద్య సదుపాయాల కల్పన, వారిలో వృత్తి నైపుణ్యాలు పెంచడం, నయం అయిన వారికి పునరావాస కల్పన, కుష్టురోగుల పట్ల సమాజ స్పందన మార్చడానికి కృషి చేశారు. మురళీధర్ సేవలను గుర్తించిన పౌర సమాజం వారిని ప్రేమతో "బాబా ఆమ్టే"గా పిలవడం ప్రారంభించారు. ఆమ్టేతో పాటు వారి సతీమణి సాధన ఆమ్టే కూడా అదే బాటలో నడుస్తూ భర్తకు తగిన భార్యగా పేరు తెచ్చుకున్నారు. ఇదే క్రమంలో మూడు ఆశ్రమాలను నడుపుతూ, వారి కోసం 1949లో ఆసుపత్రిని ఏర్పాటు చేసి కుష్టురోగుల పాలిట దేవుడిగా నిలిచారు. 1973లో గర్చిరోలి జిల్లాలో గోండు గిరిజనుల దీనస్థితులను చూసి "లోక్ బిరాదారి ప్రకల్ప్"ను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారు. 1990లో 'సర్దార్ సరోవర్ డ్యామ్' నిర్మాణంతో పర్యావరణం విచ్ఛిన్నం అవుతుందని మేధా పాట్కర్ ప్రారంభించిన "నర్మదలా బచావో ఆందోళన్"లో పాల్గొని తన పర్యవరణ ప్రేమను రుజువు చేసుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, వన్యప్రాణి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, జాతీయ సమైక్యత, గిరిజనాభివృద్ధి లాంటి రంగాల్లో విశేష కృషి చేశారు.

**వరించిన ప్రతిష్టాత్మక పురస్కారాలు, అవార్డులు:**

బాబా ఆమ్టే చేసిన సంఘ సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ (1971), మెగసెసె అవార్డు(1985), పద్మ భూషన్(1986), రాష్ట్రీయ భూషన్(1978), జమ్నాలాల్ బజాజ్ అవార్డు(1979), ఇందిరాగాంధీ స్మారక అవార్డు(1985), ఐరాస మానవ హక్కుల గాంధీ పీస్ ప్రైజ్(1999), మహారాష్ట్ర భూషన్ అవార్డు(2004) లయతో పాటు మరో 30కి పైగా ప్రతిష్టాత్మక అవార్డులు పొందారు. యూనివర్సిటీల చేత మూడు డి లిట్ టైటిల్స్, పలు గౌరవ డాక్టరేట్లు స్వీకరించారు మన బాబా ఆమ్టే. దేశికోత్తమ్, అభయ సాధక్, కృషి రత్న లాంటి పలు బిరుదులు కూడా పొందడం విశేషం.

**సంఘ సేవలో బాబా ఆమ్టే ఆదర్శ కుటుంబం:**

బాబా ఆమ్టే దంపతుల నుండి ప్రేరణ పొందిన వారి ఇరువురు సుపుత్రులు (వికాశ్, ప్రకాశ్ ఆమ్టేలు), ఇద్దరు కోడల్లు (మందాకిని, భారతి) కూడా వైద్యులుగా కుష్టు రోగులకు ప్రత్యేక ఆశ్రమాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు ఉచితంగా పేదల కోసం నడిపిస్తున్నారు.

తన 93వ ఏట తను స్థాపించగా ఆశ్రమంలోనే 09 ఫిబ్రవరి 2008న తుది శ్వాస విడిచిన బాబా ఆమ్టే నిస్వార్థ జీవితం నేటి పౌర సమాజానికి, ముఖ్యంగా యువభారతానికి ప్రేరణగా నిలవాలని కోరుకుందాం, వారు చూపిన సంఘ సేవ బాటలో నడుస్తూ మన జన్మలను పుణీతం చేసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037




# 19వ వార్డులో బీఆర్ఎస్ జోరు..



**మాడ హరీష్‌రెడ్డి ప్రచారానికి వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం**

**'మాడ'కు 'గండ్ర' దంపతుల అండ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల వేడి రోజు రోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాడ హరీష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధి సమావేశాలు, యువత--మహిళలతో నేరుగా మమేకమవుతూ ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు. వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని హరీష్‌రెడ్డి చెబుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, మున్సిపల్ స్థాయిలోనూ అదే వేగంతో పనులు చేస్తామని భరోసా కల్పిస్తున్నారు. ప్రచారంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ముఖ్యంగా యువత నుంచి హరీష్‌రెడ్డికి విశేష స్పందన లభిస్తోంది. "వార్డుకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలి" అన్న ప్రజల ఆకాంక్షకు హరీష్‌రెడ్డి సరైన ఎంపికగా నిలుస్తున్నారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే పలు కాలనీల్లో జరిగిన ప్రచారంలో ప్రజల నుంచి వచ్చిన ఆదరణతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. 19వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమన్న విశ్వాసం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది

**'మాడ'కు 'గండ్ర' దంపతుల అండ**

మాడ హరీష్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షురాలు జ్యోతి దంపతుల అండ ఉండడంతో హరీశ్ రెడ్డి గెలుపు ఖాయమైంది. గండ్ర దంపతులు 19వ వార్డులో విస్తృత ప్రచారం చేపడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. వార్డు ప్రజలు వారికి బ్రహ్మరథం పడుతున్నారు.

# 20వ వార్డులో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ రాజు నాయక్ ముందంజ**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విస్తృత ప్రచారం**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా ఇస్లావత్ రాజు నాయక్ బరిలో నిలిచి, విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇస్లావత్ రాజు నాయక్ గెలుపు ఖాయమైంది. ప్రజల మధ్యే ఉంటూ, ప్రతి గల్లీ, ప్రతి ఇంటిని చేరుతూ తన అభివృద్ధి ప్రణాళికలను వివరిసున్నారు. తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు భద్రత కల్పించే కార్యక్రమాలపై ఆయన దృష్టి సారించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సంక్షేమ పాలనకు ప్రతీకగా నిలుస్తోందని, అదే మార్గంలో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని రాజు నాయక్ తెలిపారు. ప్రచా రంలో భాగంగా స్థానిక సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటికి తక్షణ పరిష్కారాలు చూపిస్తానని హామీ ఇచ్చారు. ఆయన సరళ స్వభావం, ప్రజలకు అందుబాటులో ఉండే తత్వం ఓటర్లను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా యువకులు, మహిళలు, వృద్ధులు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. 20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ఇస్లావత్ రాజు నాయక్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇస్లావత్ రాజు నాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విస్తృత ప్రచారం**



20వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి విస్లావత్ రాజు నాయక్ గెలుపు కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విస్తృత ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, పట్టణ అధ్యక్షుడు దేవన్ రాజు నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

## కార్పొరేషన్ పోరులో..

# బంధుఘనం

**5, 6వ డివిజన్లలో అక్కా చెల్లెళ్ల జోరు.. దూసుకెళ్తున్న ఆప్ (చీపురు) పార్టీ**




**మంచిర్యాల, ఫిబ్రవరి 8(నినాదం)** : మహిళలు రాజకీయాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. వంటింటికి పరిమితం కాకుండా ఎన్నికల్లో రాజకీయ చక్రం తిప్పుతున్నారు. మంచిర్యాల కార్పొరేషన్ లో అక్కా చెల్లెళ్లు ఇద్దరు వేర్వేరు డివిజన్లలో ఆప్ (చీపురు) పార్టీ తరపున కార్పొరేటర్లుగా బరిలో నిలిచారు. 5వ డివిజన్ తలారి కళ్యాణి- సమ్మయ్య, 6వ డివిజన్లో తలారి శ్రీలత- రాజు , ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున రంగంలో దిగారు. ఈ రెండు డివిజన్ లలో ఎస్సీ మహిళ రిజర్వేషన్ రావడంతో భర్తల ప్రోత్సహంతో వేర్వేరు డివిజన్లలో బరిలో ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో కలిసి ప్రచారం చేస్తు శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారు. ప్రచారంలో ఇద్దరికీ అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారు రెండు డివిజన్లలో అక్కా చెల్లెళ్ల విజయం దిశగా దూసుకువెళ్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అభ్యర్థులు మాట్లాడుతూ 5, 6వ డివిజన్లలో ప్రజలు గెలిపిస్తే కుక్కలు, కోతుల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. రోడ్లు, డ్రైనేజీలు, వీటిలైట్లు సీసీ కెమెరాలు, 100 రోజులకు ఒకసారి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తాం. సొంతంగా వ్యాపారం చేసుకునేవారికి బ్యాంకుల చుట్టు తిరుగకుండా లోన్లు ఇప్పిస్తాం. గ్రంథాలయం, ఇళ్ల పట్టాలు రాని వారికి పట్టాలు ఇప్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇప్పించడం, ఫించన్లు ఇప్పిస్తామని పేర్కొన్నారు. అర్హులైన వారికి లేబర్ కార్డు, ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించబడును. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. 5, 6వ డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

# నేదునూరి మాట

**(ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 6 వతేది 9వ ఎడిషన్ పరీక్ష పే చర్చ దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తల్లిదండ్రుల్లో ఉపాధ్యాయుల్లో ఉత్సాహన్ని నింపింది. స్పందిస్తూ.రాసిన కవిత)**

విద్యార్థి ఒత్తిడి వద్దు
ఆత్మవిశ్వాసమే హద్దు
విద్యార్థులు పరీక్షలను
భయంగా కాకుండ
ఒక పండుగలా భావించాలి
విద్యార్థి ఒత్తిడి వద్దు
ఆత్మ విశ్వాసమే హద్దు
విజయమే నీ పద్దు
పరీక్షలు జీవితంలో
ఒక భాగం పరీక్షలు శక్తిని
పరీక్షించడానికి కాదు
సామర్థ్యాన్ని నిరూపించడానికి
సవాళ్లను అవకాశాలుగా
మార్చుకో సొంత శైలిని
అలవర్చుకునే అధ్యయనం
నీహద్దు కావాలి
విద్యార్థి పోలికలు వద్దు
స్వయం పోటీయే ముద్దు
అందరి నుంచి విని మనదైన
శైలిలో సాగడం హద్దు కావాలి
అర్థం లేని భయాలను వదలాలి
పట్టుదల సానుకూల దృక్పథం
సమయపాలన ఆత్మవిశ్వాసం
ఆరోగ్యకరమైన జీవన శైలి
విషయాల అనుసంధానంతో
మనసును సిద్ధం చేసుకో
కంఫర్ట్ జోన్ నుండి బయటకు
రావాలి
విద్యార్థి టెనేషన్ వద్దు
అటెన్షన్ ముద్దు
విద్యార్థి ఆందోళన వద్దు
ఆలోచనే ముద్దు
విద్యార్థి ఆలోచించు విశ్లేషించు
విద్యార్థి స్పందించు
ఆశయాలను సాధించు
విద్యార్థి అధ్యయనం చేయు
అవగాహన పెంచుకో
విద్యార్థి అభ్యసనం అలవాటైతె
అనువర్తనం పరివర్తనమౌతది
విద్యార్థి విశ్లేషణ వివరణ విమర్శ
విస్తృతమైతే సమర్పణ సృజన
సామర్థ్యాలు ఇనుమడిస్తాయి

సమయ పాలన పాఠ్యాంశాలపై
సాధికారిత సత్ ఫలితాలిస్థాయి
విద్యార్థి షార్ట్ కట్స్ వద్దు స్మార్ట్
వర్క్ ముద్దు
విద్యార్థి సృజన సన్మార్గమైతె
విజయాలు సిద్ధిస్తాయి
విద్యార్థి విజయ సాధన కాంక్ష
నిరంతరం వెలిగే జ్యోతి కావాలి
సృజనాత్మకత పట్టుదల
పెట్టుబడి కావాలి
విద్యార్థి పరీకల్లో కాపీ
తాత్కాలిక విజయం
మార్కుల కంటే మైండ్ సెట్
ముఖ్యం
జీవితంలో షార్ట్ కట్స్ వద్దు
జ్ఞానం శీలం జీవన
సాఫల్యతకు మార్గం కావాలి
విద్యార్థి ఒత్తిడిని పక్కన బెట్టు
చదువు పై దృష్టి పెట్టు
తల్లి తండ్రులు ఉపాధ్యాయులు
పిల్లలను ఇతరులతో పోల్చవద్దు
వారి శక్తి సామర్థ్యం ఆసక్తిని
గుర్తించి ఎదిగేందుకు అవకాశం
కల్పించాలి ఉపాధ్యాయులు
విద్యార్థుల్లో ఉత్సుకత పెంచేలా
బోధించాలి
విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధిపై
దృష్టి పెట్టాలి
పాజిటివ్ దృక్పథం తో విద్యార్థి
లక్ష్య సాధనకు సహకరించాలి
పిల్లలపై భారీ అంచనాలు వద్దు
నచ్చిన రంగాల్లో రాణించేట్లు
ప్రోత్సహించడమే ముద్దు
విద్యార్థి మనోప్రశాంతత
ఆత్మవిశ్వాసం ప్రతిభా
పాటవాలకు ఉద్దీపనం కావాలి
యావరేజే అద్భుతాలకు
ఆలంబన కావాలి
విద్యార్థి ఆత్మన్యూనత
విడనాడాలి
నైపుణ్యాభివృద్ధితో జీవిత
నైపుణ్యాలు పెంచుకొని
వృత్తిపరమైన అభివృద్ధి
సాధించడం జీవన శైలి కావాలి
విద్యార్థి రాంకుల కొరకు పరుగు
వద్దు రాణింపే మంత్రం కావాలి
పఠనాసక్తే తంత్రం కావాలి
వివేచన విచక్షణ యంత్రం
కావాలి
సమయ పాలన స్వావలంభన
సమయాన్ని సృజనను
సన్మార్గంలో పెడితే అద్భుతాలు
ఆవిష్కృతమౌతాయి
విద్యార్థి జీవిత కాల చక్రంలో
వచ్చే మార్పులను ప్రతిభను
గుర్తిస్తే విజయాలు
రాజ్యమేలుతాయి
విద్యార్థి ఆన్లైన్ గేమ్స్
సోషల్ మీడియా వద్దు
సోషలైజేషన్ హద్దు
పుస్తకాలకు దగ్గరగా
గ్యాడ్జెట్స్ రహితంగా
ప్రతి ఇల్లు టెక్నాలజీ ఫ్రీ జోన్
కావాలి
గ్యాడ్జెట్ల బానిసత్వం వద్దు
ఎఐ సాంకేతికత జ్ఞానవికాసానికి
ఆలోచనావిదానం మెరుగుకు
ఉపయోగించాలి
క్రీడలు చదువులు కళలు
హాబీల మధ్య సమతుల్యత
పాటించాలి
స్కిల్స్ తో జీవితంలో రాణించాలి
విదార్థులు తమ కలలు
నిజం చేసుకోవడానికి
ధైర్యంగా ముందుకు సాగాలి
వైఫల్యాలకు భయపడొద్దు
జీవితంలో ఉల్లాసం ఉత్సాహం
ఉప్పొంగాలి
మాతృబాషపై మమకారం
ప్రాంతీయ భాషపై ఆసక్తి
ప్రాచీన భాషలపై అభిమానం
భారతీయ సంస్కృతి చరిత్ర
వారసత్వ సంపదపై అవగాహన
చైతన్యం పెంచుకొని
భారత జాతి ప్రతిభా ఔన్నత్యాన్ని
ప్రపంచానికి చాటాలి
విశ్వ విజేతలుగా నిలువాలి
జగతిన వెలుగులు నింపాలి
వికసిత భారత్ లక్ష్యసాధనకై
సారథులుగా ఎదుగాలి



**నేదునూరి కనకయ్య అధ్యక్షులు**
**తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం' '**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**హైదరాబాద్ 9440245771**

# "అభివృద్ధి చూసి"
# "మరోమారు ఆశీర్వదించండి"

**అభివృద్దే ఆశయంగా ప్రజలకు సేవ చేస్తాం**

**15 వ వార్డు అభివృద్ధికి ముందుకు వస్తున్నాం**

**మరో మారు ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తాం**





**చేవెళ్ల ఫిబ్రవరి8 (నినాదం):** చేవెళ్ల పట్టణ అభివృద్ధికి సర్పంచ్ గా ఎన్నో సేవలందించాం, అభివృద్ధిని చూసి మరోమారు ఆశీర్వదించలని, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆకాంక్షించారు.. చేవెళ్ల మున్సిపాలిటీ 15వ వార్డు ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది.. చేవెళ్ల మాజీ సర్పంచ్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.. మరోమారు చేవెళ్ల మున్సిపల్ 15 వ వార్డును,ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రంగంలోకి దిగిన 15 వ వార్డు,ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. 'గుణవంతుడు'గా పేరు పొందిన శైలజ ఆగి రెడ్డి తన వార్డులో అడుగుపెట్టిన ప్రతిచోటా మహిళలు, యువత, వృద్ధులు హారతులతో స్వాగతం పలుకుతున్నారు.

**అందుబాటులో ఉండే నాయకుడు**

"మన సమస్య తెలిసిన వ్యక్తి.. మన కష్టంలో పాలుపంచుకునే వ్యక్తి" అంటూ 15వ వార్డు ప్రజలు శైలజ ఆగి రెడ్డి కి బ్రహ్మరథం పడుతున్నారు. గతంలో ఆయన చేసిన సామాజిక సేవలు నేడు ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి.

**వార్డు సమగ్ర అభివృద్ధి**

మురుగునీటి కాలువల ఆధునీకరణ, సిమెంట్ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. 15 వ వార్డును పట్టణంలోనే అత్యుత్తమ వార్డుగా మారుస్తానని ఆయన ప్రతిన బూనారు.

**సేవయే మార్గం**

ఎన్నికల కోసం కాకుండా, దశాబ్దాలుగా 15 వ వార్డు ద్వారా పేదలకు అండగా నిలిచిన చరిత్ర బండారి శైలజ ఆగిరెడ్డి,కుటుంబానిది. ఈ నమ్మకమే ప్రజలను ఆయన వైపు నడిపిస్తోంది.

**ఓటర్లకు బండారి శైలజ ఆగి రెడ్డి విన్నపం**

"నేను మీ బిడ్డను.. మీ కష్టసుఖాల్లో తోడుండే మీ ఇంటి మనిషిని. 15వ వార్డు అభివృద్ధి కోసం, మీ ఆశీస్సులతో పోటీ చేస్తున్నాను. కేవలం మాటలు చెప్పడం కాదు.. చేతల్లో అభివృద్ధిని చూపిస్తాను. ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను."

**విజయ సంకేతం**

వార్డులో ఉన్న మెజారిటీ సామాజిక వర్గాలు, యువత ఇప్పటికే బండారి శైలజ ఆగిరెడ్డి,కి మద్దతు ప్రకటించాయి. ఆమె గెలుపు కేవలం లాంఛనమేనని స్థానిక విశ్లేషకులు చెబుతున్నారు. అవినీతి లేని పాలన, అభివృద్ధి నిండిన వార్డు కావాలంటే దేవర సమత వెంకటరెడ్డియే సరైన నాయకుడని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.



## దూసుకెళ్తున్న 'చుక్క'..
# బీజెపి గెలుపు పక్కా..

**41 వ డివిజనులో సాయిప్రదీప్ హవా.**

**డివిజను సమస్యలే ఎజెండాగా దూకుడు..!**




**రామగుండం, (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41 వ డివిజన్ రాజకీయంగా కీలక మలుపు తిరుగుతోంది. ప్రజా సమస్యలపై లోతైన అవగాహన, సేవాభావంతో ముందుకు సాగుతున్న బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి చుక్క సాయి ప్రదీప్ ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తున్నారు. "ప్రజా సంక్షేమమే ధ్యేయం" ఇంటింటా ప్రచారంతో ప్రజలకు చేరువ అవుతున్నారు.డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా"ప్రజా సంక్షేమమే నా ధ్యేయం" అనే నినాదంతో చుక్క సాయి ప్రదీప్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. స్థానిక సమస్యలను నేరుగా వింటూ, వాటికి పరిష్కార మార్గాలను వివరిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. ప్రాథమిక సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ,41వ డివిజన్‌లో ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న రోడ్ల దుస్థితి డ్రైనేజీ సమస్యలు తాగునీటి కొరత పారిశుధ్య లోపాలు యువతకు ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో చెక్కా సాయి ప్రదీప్ ముందుకు సాగుతున్నారు. మాటలకే పరిమితం కాకుండా, అమలు చేయగల అభివృద్ధి దిశగా ప్రజలను ఒప్పిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. యువత, మహిళలు, వృద్ధుల నుంచి విశేష స్పందన ప్రత్యేకించి యువత, మహిళలు, వృద్ధులు చెక్కా సాయి ప్రదీప్ ప్రచారానికి భారీగా స్పందిస్తున్నారు."మన సమస్యలు అర్థం చేసుకునే నాయకుడు" అంటూ పలువురు తమ మద్దతు ప్రకటించడం డివిజన్‌లో చర్చనీయాంశంగా మారింది. 41వ డివిజన్‌లో బీజేపీకి పెరుగుతున్న బలం...!ప్రజలతో నేరుగా మమేకమవుతూ, సేవను రాజకీయ ఆయుధంగా మార్చుకున్న చెక్కా సాయి ప్రదీప్ ప్రచారం 41వ డివిజన్‌లో బీజేపీకి కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రానున్న రోజుల్లో డివిజన్ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఈ బ్యాంకులు మీ సొంతింటి కలను నిజం చేస్తాయి!

**అది కూడా అతి తక్కువ వడ్డీ రేటుకే..**




సొంత ఇంటి కలకు గృహ రుణ వడ్డీ రేట్లే ప్రధాన అడ్డంకి. పారదర్శకత, తక్కువ ఛార్జీల కారణంగా ప్రభుత్వ బ్యాంకులు ప్రాధాన్యత ఎంపిక. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ాదీ× వంటివి దాదాపు 7 శాతం వడ్డీకి రుణాలు అందిస్తున్నాయి. చాలా మందికి సొంత ఇంటి కల ఉంటుంది. కానీ ఈ కలకి, వాస్తవికతకు మధ్య ఉన్న అతిపెద్ద అడ్డంకి గృహ రుణ వడ్డీ రేటు. ప్రజలు ఇల్లు కొనాలని ఆలోచించినప్పుడు, ప్రభుత్వ బ్యాంకులే తరచుగా గుర్తుకు వచ్చే మొదటి ఎంపిక. కొంచెం ఎక్కువ వడ్డీ రేటు కూడా చాలా సంవత్సరాలుగా అధిక జువీ×లకు దారితీయవచ్చు, ఫలితంగా లక్షల రూపాయల అదనపు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే చాలా మధ్యతరగతి కుటుంబాలు గృహ రుణాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులపై నమ్మకం ఉంచుతూనే ఉన్నాయి. ఎక్కువ పారదర్శకత, తక్కువ ఛార్జీలు, నమ్మదగిన వ్యవస్థతో, ప్రభుత్వ బ్యాంకులు ప్రాధాన్యత ఎంపికగా ఉన్నాయి. ప్రస్తుతం ఏ ప్రభుత్వ బ్యాంకు చౌకైన గృహ రుణాన్ని అందిస్తుందో తెలుసుకుందాం. ఇటీవలి డేటా ప్రకారం కొన్ని ప్రభుత్వ బ్యాంకులు దాదాపు 7 శాతం వడ్డీకి గృహ రుణాలను అందిస్తున్నాయి, ఇది ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో చాలా ఆకర్షణీయంగా పరిగణించబడుతుంది. లిస్ట్ చూస్తే.. బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం 7.10 రేటుతో అత్యంత చౌకైన గృహ రుణాన్ని అందిస్తోంది. దాని తర్వాత కెనరా బ్యాంక్ 7.15 శాతం రేటుతో ఉంది. దేశంలో అతిపెద్ద రుణదాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.25 శాతం రేటును అందిస్తోంది, ఇది ఇప్పటికీ భద్రత, నెట్‌వర్క్ పరంగా చాలా పోటీ రేటుగా పరిగణించబడుతుంది. ప్రభుత్వ బ్యాంకుల అతిపెద్ద ప్రయోజనం పారదర్శకత. సాధారణంగా ఎటువంటి దాచిన ఛార్జీలు ఉండవు, రూల్ స్పష్టంగా పేర్కొనబడతాయి. కొన్నిసార్లు పండుగ సీజన్లలో లేదా ప్రత్యేక పథకాల కింద, ప్రాసెసింగ్ ఫీజులు కూడా మాఫీ చేయబడతాయి. అదనంగా ప్రభుత్వ బ్యాంకులు రెపో రేటు కోతల ప్రయోజనాన్ని వినియోగదారులకు చాలా త్వరగా అందిస్తాయి. ముఖ్యంగా తక్కువ వడ్డీ రేటు పొందడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్

సోమవారం, తెలంగాణ
9 ఫిబ్రవరి 2026
ninadam.in

## కరాటేలో మెలకువలు నేర్చుకొని విజేతలుగా నిలవాలి

### మేరా యువభారత్ కరాటే విజేతలతో బిజెపి నేత రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం):** కరాటే పోటీలలో విజేతలుగా నిలవాలంటే మారుతున్న కాలానుగుణంగా కావలసిన శిక్షణ మెలకువలను నేర్చుకుని విజేతలుగా నిలవాలని బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ ఏపీఐఐసీ కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో డి యు స్పోర్ట్స్ అకాడమీ ఇన్ ఇండియా కరాటే నిర్వాహకులు మేరా యువభారత్ రంగారెడ్డి నగర్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలు, శీల్డులు అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అందజేశారు. తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన కరాటే పోటీదారులు జిల్లా స్థాయి ఓపెన్ మెటీరియల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ డి యు స్పోర్ట్స్ అకాడమీ ఇన్ ఇండియా కరాటే పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలను కార్పోరేటర్ అభినందిస్తూ రానున కాలంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలిచి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయి, శ్రీనివాస్ మాస్టర్, ఉదయ్ మాస్టర్, సాయి కుమార్ మాస్టర్, మాస్టర్ అన్సారి మహారాష్ట్ర, విక్రమ్ మాస్టర్ జనగాం తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ దేవి జాతర మహోత్సవాలు

### అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కట్ట మైసమ్మ దేవి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవిమాత ఆలయంలో కార్పొరేటర్ పూజలు



**అల్వాల్, ఫిబ్రవరి 08 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధి శ్రీసాయిసూర్య ఎన్క్లేవ్ ఫేజ్ - 2, వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్ బాబు, అమర శ్రీను, దేచు గంగాధర్, పెద్ది రమేష్, కిషన్, మందమూల వీరేశం, శివరాత్రి శ్రీనివాస్, జగ్గయ్య, గంగ రంగం, గంగా మల్లేష్, బచ్చు చంద్రశేఖర్, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సుభాష్ గౌడ్, సందీప్ రెడ్డి, సంపత్ సుదర్శన్, ఆకిటి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కాప్రా, ఫిబ్రవరి 8 (నినాదం) :** నాచారం సర్కిల్ హెచ్‌బి కాలనీ డివిజన్‌లోని పలు కాలనీలలో 5 కోట్ల 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి విషయంలో శక్తివంచన లేకుండా నాకు సాధ్యమైనంత వరకు మీకు సేవ చేశానని, మీకు సేవ చేయడానికి నాకు డివిజన్ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నానని, నా యొక్క పదవీ కాలం మరో రెండు రోజుల్లో ముగియనుందని, గడిచిన 5 సంవత్సరాల కాలంగా నాకు సహకరిస్తూ ప్రోత్సహించిన డివిజన్ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులకు, డివిజన్ పార్టీ సభ్యులకు, డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. పదవిలో ఉన్న లేకపోయినా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఈ ఉమా మహేశ్వరి, ఏఈ స్పందన, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, బోదాసు రవి, మల్లారెడ్డి, ఇక్బాల్, సతీష్ రెడ్డి, ఆలీముద్దీన్, కోటిరెడ్డి, బాల్ రెడ్డి, అంజయ్య, యాదగిరి, కిస్టపర్, ఎల్లయ్య, సుధాకర్, ఎల్లయ్య, రఘు, బుచ్చి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రత్నమాల, అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య, పూర్ణ చందర్, శ్రీనివాస్ గౌడ్, శివ, మోర మల్లారెడ్డి, దేవిరాజ్, సుఖేందర్ రెడ్డి, రామచంద్ర మూర్తి, చారి, అంజయ్య గౌడ్, శివరాం ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, గోవింద రెడ్డి, దేవేందర్ కుమార్, ప్రసాద్, దాసు, జైపాల్ నాయుడు, శ్రీవాణి, నరసింహ, శ్రీపతి, వీర భద్రారావు, వసంత రావు, కిరణ్, చారి, బాలయ్య గౌడ్, నరహరి, కుమార్, ప్రసాద్, నవీన్ గౌడ్, శశి రాజ్, నగేష్, పూస రమేష్, నవీన్, మహేష్, కుమార్, అజయ్, అశోక్, రామకృష్ణ, చక్రవర్తి, జయపాల్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారాలతో అభివృద్ధికి మరింత ఊతం





### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి ప్రాంతంలో జాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “రామరాజు కాటన్ షోరూం” ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభమవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో పెట్టుబడులు పెరగడంతో ఆ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, రాఘవేంద్రరావు, సుజాత, బొర్రా దేవి చందు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు బొబ్బా శ్రీనివాస్, సాంబశివ రెడ్డి, శ్రీకర్ గుప్తా, జశ్వంత్, స్వామి, ప్రదీప్, వైయస్సార్, నరసింహా రాజు, ప్రసాద్, మెహబూబ్, ఆనంద్ రెడ్డి, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు

## సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

### బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం):** సురారం ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతరలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించారు. జాతర నిర్వహణ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, “మన సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయి. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి” అని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జిల్లా ఫిషెరీస్ చైర్మన్ మన్నే రాజు, వారాల వినోద్, యాది రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, బాబు గౌడ్, సాయి గౌడ్, రాజ్ కుమార్, జానకి రామ్, కోలా శ్రీకాంత్, అజయ్, సంపత్, దినేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బౌరంపేట్ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ది రాములు, సమ్మయ్య నేత, గుబ్బాల లక్ష్మినారాయణ, సాయి రామ్ రెడ్డి, ఘనీ మరియు ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిసి రోడ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన



**అల్వాల్, ఫిబ్రవరి 8 ( నినాదం):** సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ సూచించారు. ఆదివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ శ్రీనివాస్ కాలనీలో 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్. కాలనీవాసులు స్థానికులు వీరేష్, కన్నా, దేవయ్య గౌడ్, శంకర్, నరేష్, సుజాత, కళావతి, జమున, సురేష్, విజయ శేఖర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

## పర్యావరణానికి సేవ చేయడం సంతోషంగా ఉంది

### కార్పొరేటర్ శ్రవణ్

### కార్పొరేటర్ శ్రవణ్‌ను సన్మానించిన సఫిల్ గూడ లాఫింగ్ క్లబ్ సభ్యులు




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (నినాదం):** పర్యావరణానికి సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ముందు, ముందు మరిన్ని సేవలు అందిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నాటికి ఐదేండ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆదివారం సఫిల్ గూడ లాఫింగ్ క్లబ్ సభ్యులు మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ను ఘనంగా సన్మానించారు. ఐదెండ్ల పదవీకాలంలో సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు. నిత్యం కష్టపడి పనిచేసేటువంటి శ్రవణ్ లాంటి నాయకులు సమాజానికి అవసరమని వారికి వెన్నంటే ఉంటామని పలువురు సభ్యులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ సఫిల్ గూడ అభివృద్ధికి దాదాపు 9 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం జరిగిందని అన్నారు. సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను 0.5 ఎం ఎల్ డి నుండి 6 ఎం ఎల్ డి వరకు పెంచడానికి విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. రెండు కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో చెరువుకు మురికి నీటి శుద్ధీకరణ పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ దొరికిందని, టెండర్ పెట్టామని, త్వరలో పనులు మొదలుకానున్నాయన్నారు. దాదాపు 60 కోట్ల రూపాయల వ్యయంతో సఫిల్ గూడ రూపురేఖలు మార్చే డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అసెంబ్లీ కమీషనర్ వద్ద ఉందని త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి పోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ సభ్యులు వెంకటాచారి, నాగేశ్వరరావు, దుర్గా, వసంతరావు, ప్రకాశ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, హరినాథ్, నందు, మురళి, మాధవ్, వేణుగోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 8(నినాదం):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్, కేశవ్ నగర్‌లలో ఆదివారం దాదాపు 40 లక్షల రూపాయల వ్యయం తో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓల్డ్ నేరేడ్ మెట్, కేశవ్ నగర్ లో పాదయాత్ర చేపట్టి భూగర్భడ్రైనేజి, సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఓల్డ్ నేరేడ్ మెట్ లో ప్రతి రోడ్డు పూర్తి చేసామని ఒకటి మిగిలి ఉన్న చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేశవ్ నగర్ లో 20 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని సందులలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డుపనులను చేపడుతున్నామని, కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధి పైన మాట్లాడటం మానేసి, కొందరు చిల్లర రాజకీయాలు చేయడాన్ని ఏ విధంగా చూడాలో ప్రజలకే తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందు యాదవ్, మురళి గౌడ్, మాధవ్, పవన్, రామచందర్, శ్రీలక్ష్మి, చిరంజీవి, చిట్టి, నరేష్ క్రాంతి, ప్రభాకర్, రమేష్, పలువురు బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌వి తెలంగాణ యూత్ బ్రాహ్మణ యువజన మహాసభ విజయవంతం







### దత్తత తీసుకున్న బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు సహకారం

### చెక్ అందజేసిన శేషం రఘు కిరణ్ ఆచార్యులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (నినాదం):** బ్రాహ్మణ సేవా వాహిని (బి ఎస్ వి) తెలంగాణ యూత్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ యువజన మహాసభ ను బ్రాహ్మణ సేవా వాహిని ఫౌండర్ ఒ అధ్యక్షులు శేషం రఘుకిరణ్ ఆచార్యుల సారథ్యంలో అదివరం మల్కాజిగిరి లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో 1400 మంది బ్రాహ్మణ సముదాయంతో మహాసభ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు కిరణ్ ఆచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ మహిళా అభ్యున్నతీ, అర్చక పురోహిత, వేద పండితులకు ప్రోత్సాహం విద్య నైపుణ్యం, ఉద్యోగ శక్తి ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత వివాహ వేదిక, ధర్మసంస్కృతి సంరక్షణ, యువత భవిష్యత్ కార్యాచరణ నాయకత్వం వికాసం గురించి సభలో సవివరంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ బ్రాహ్మణ యువజన మహాసభకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి, తెలంగాణ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ పాల్గొని మాట్లాడుతూ మహాసభ లో ప్రస్తావించిన అంశాలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను పునరుద్ధరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజేశ్వర శర్మ, విష్ణుబట్ల, పతంజలి శర్మ, ప్రధాన కార్యదర్శి భాస్కర వజ్ఝల, వెంకటేశ్వర శర్మ, అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు తెలిదేవరపల్లి సీతారామ శాస్త్రి, సహాయ కార్యదర్శి భువనగిరి సందీప్ శర్మ, ఉపాధ్యక్షులు పిఆర్ఓ కొండపల్లి రాకేష్ కుమార్, ఆరుట్ల కేశమూర్తి, కాటూరి సందీప్ చార్యులు, అన్నంబోట్ల రాఘవ శర్మ, కాటూరి సందీపచార్యులు, శేషం శ్రీకరాచార్యులు, నందూరి పవన్, మరింగంటి రాఘవాచార్యులు, శేషం సుధీర్ ఆచార్యులు, పెరవల్లి ప్రవీణ్ శర్మ వేదుల శ్రీనివాస్, నీలంరాజు మధుసూదన్ వెంకన్న, రమేష్, జగన్నాథ్, దేశ్పాండే, లంక రాజేష్, శేఖర్ శర్మ, బ్రాహ్మణ సేవా యువజన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 44వ ఆరాధన యాదే పాజిల్



**అల్వాల్, ఫిబ్రవరి 08 (నినాదం):** యాప్రాల్ లోని సద్గురు కాజా మహమ్మద్ పాజిల్ ప్రభు చిస్తియా ఆశ్రమంలో 44వ ఆరాధన యాదే పాజిల్ (ఉర్సు) ఉత్సవాలు నిర్వాహకులు రెండు రోజులు ఘనంగా నిర్వహించారు. అల్వాల్ మండల పరిధి వారే కాకుండా పరిసాల ప్రాంతాల వారు పాల్గొన్నారు. శనివారం గంధం ఊరేగింపు యాప్రాల్ నుండి సాయంత్రం బయలుదేరి తిరిగి గురుగుట్ట ఆశ్రమం చేరుకున్నారని పేర్కొన్నారు. ఉదయం చద్దర్ సమర్పణ, గంధం, పూల అలంకరణ జరుగుతుందని, రెండవ రోజు ఆదివారం ఉదయం వేదాంత హారతి, ఖవాలీ, భజన ఘనంగా నిర్వహించారు తదుపరి పూల సమర్పణ, ప్రార్థన నిర్వహించిన అనంతరం భక్తులు గురువుగారి ఆశీస్సులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాప్రాల్. జవహర్ నగర్. ప్రాంతాల వారే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 8 (నినాదం):** నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీ లలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ పరిధిలోని చిన్న కందిగూడలో ఆదివారం రూ.26 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల పనులను నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను స్థానిక నాయకుల ద్వారా తన ద్రుష్టి కి తీసుకువస్తే, వెంటనే సంబందిత అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొతపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య, సత్యనారాయణ, శ్యామ్, సాయి, ఆకారం సాయి, రమేష్, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా షిర్డీసాయి నాధుని 18వ వార్షికోత్సవం



**అల్వాల్, ఫిబ్రవరి 8(నినాదం):** శ్రీ సాయి బృందావన్ కాలనీలో జొన్న బండ ఓల్డ్ ఆల్వాల్ లో గల శ్రీ సాయిబాబా దేవాలయ 18వ వార్షికోత్సవం వంశ పరంపర ధర్మకర్త జోగిరాజు ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఉదయము 7 గంటలకు పంచామృత అభిషేకము ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణ ,వంశపారంపర్య ధర్మకర్త జోగిరాజు ఆధ్వర్యంలో దేవాలయ ప్రధాన అర్చకులు రాఘవ శర్మ సహకారంతో వేడుకలు జరిపారు. స్వామివారిని పల్లకి సేవలో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రఘుపతి రెడ్డి, శ్రీనాథ్, నరసింహ శాస్త్రి ,నవీను, గోపాల్, సునీల్ ,అంజలి ,అరుణ, విజయలక్ష్మి, శిల్ప అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ వడ్డెర సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కాప్రా, ఫిబ్రవరి 8 (నినాదం):** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ వడ్డెర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వడ్డెర సంఘం చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని పేర్కొంటూ భవిష్యత్తులో కూడా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బోదాసు. లక్ష్మీనారాయణ, వి. నర్సింహ, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సంఘ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ కట్ట మైసమ్మ జాతర సందర్భంగా బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర వేడుకల్లో కార్పొరేటర్ తో పాటు శ్రీనివాస్, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు

### గెలుపే లక్ష్యంగా నాగుల ప్రేమ్ సాయి ప్రచారం



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట మున్సి పల్ పరిధి లోని 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న నాగుల ప్రేమ్ సాయి తన ప్రచారాన్ని ము మ్మరంగా కొనసాగి స్తున్నారు. ఇప్ప టికే ప్రతి ఇంటికి వెళ్లి చెయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ప్రేమ్ సాయి గెలుపు దిశగా వెళ్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను మీకు అందుబాటులో ఉండి అందిస్తానని వార్డు ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. నిజాయితీగల కుటుంబం నుండి వస్తున్న నాగుల ప్రేమ్ సాయి పట్ల స్థాని క ఓటర్లు మొగ్గు చూపుతున్నారు. ప్రత్యర్థుల ఊహకు కూడా అందకుండా తన ప్రచారాన్ని కొనసా గిస్తున్న ప్రేమ్ సాయి పట్ల 21 వ వార్డు ఓటర్లు సానుకూలంగా ఉండడంతో తన గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్న ప్రేమ్ సాయి కుటుంబ సభ్యులు. వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అప్పుడే సంక్షేమ పథకాలు ఇంటి ఇంటికి అందుతాయని ప్రేమ్ సాయి పేర్కొన్నారు.

# చంటి పిల్లలతో ప్రచారం నిర్వహిస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి

### గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న కండెం వంశీ



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి కండెం వంశీకృష్ణ తన భార్య పిల్లలతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ప్రచారంలో తన కుటుంబ సభ్యులతో కలిసి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న తనను గెలిపిస్తే అభివృద్ధి విషయంలో వార్డు ప్రజలకు అండగా ఉంటానని ఒక వైశ్య బిడ్డగా అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఇద్దరు చిన్న పిల్లలతో ప్రచారం నిర్వహిస్తున్న వంశీ పట్ల వార్డు ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఆయనకు మద్దతుగా ఉంటామని హామీ ఇస్తున్నారు. ధనవంతుడిని కాకుండా గుణవంతుడిని చూసి ఓటు వేయాలని అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ బిడ్డగా సేవ చేస్తానని వంశీ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

## పనులు చేసే ప్రభుత్వం కావాలా

# అభివృద్ధి విరోధకులు కావాలా?

### జమ్మికుంట మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### బీఆర్ఎస్,బీజేపీ అభివృద్ధి నిరోధకులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది.వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది.ప్రచారంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 25,26,27,28,12,22,23,24,7 వార్డులలో ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధుల్లో తిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని,గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి ఏం చేయలేదని,ఇక్కడున్న ఎమ్మెల్యే కి సోషల్ మీడియాలో హైప్ తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పరిష్కారం చూపెడుతుందని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికి ఆసరాగా నిలుస్తున్నారని,అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా ఉందని బిఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని,వార్డుల్లో ఉన్న డ్రైనేజ్,సీసీ రైడ్ రోడ్లు,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల అభ్యర్థులు,వార్డ్ ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డలకు అండగా రామడుగు రవీందర్

### ఆడపిల్ల పుడితే మేనమామ కానుకగా 5000 అందిస్తా
### రాజకీయ స్వలాభం కోసం కాకుండా.. ప్రజాసేవకు
### 30వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం..





**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** ఆదరించి ఆశీర్వదించండి రాజకీయ స్వలోభాలకు కాకుండా ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నానని, పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటానని రామడుగు రవీందర్అన్నారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రామడుగు రవీందర్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 30 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రామడుగు రవీందర్ ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించడంతో పాటు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాలకు స్వలాభం కోసం రాలేదని ప్రజాసేవకే వచ్చానని 30 వార్డులో ఏ సమస్య ఉన్న తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. అదేవిధంగా వార్డు పరిధిలో ఆడపిల్లకు జన్మనిచ్చిన ప్రతి కుటుంబానికి 5000 రూపాయల కానుకను అందజేస్తానని గతంలో ఉన్న పాలకుల వలే లీడర్ల వలె కాకుండా నిధులు వచ్చిన రాకున్నా సొంత డబ్బులతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డులో ఎవరైనా మరణించినట్లయితే తక్షణ సహాయం కింద 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నిరుపేద కుటుంబానికి చెందినవారు ఉన్నత చదువులు చదవడానికి అవసరమైతే సహాయ సహకారాలు కూడా అందజేస్తానని హామీ ఇచ్చారు. 30వ వార్డు ప్రజలు ఒక్కసారి మీ ఇంటి బిడ్డగా ఆదరించి తనకు కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకున్నారు.

# అధికార పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి సాధ్యం

### రోజ్ టాకీస్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించిన
### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం) :** కాంగ్రెస్ పార్టీ నుండి 37 వ డివిజన్ నుండి రజిత,38 నుండి హారిక ,56 వ డివిజన్ నుండి శారద ల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండ ని.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక న్యాయం దిశగా వుంటుంది.. మా నాయకురాలు సోనియా గాంధీ స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు..అందుకే ఇక్కడ మహిళా శక్తి కనిపిస్తుంది.గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది.. సన్న బియ్యం ఇస్తుంది.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుంది. అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. అన్నారు.నగేష్ ముదిరాజ్ నాతో పాటు కలిసి పని చేశారు,ప్రవీణ్ సీనియర్ నాయకులు వీళ్లకి మద్దతు తెలపడానికి అందరం ఇక్కడికి వచ్చాం.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించలని కొరారు.కరీంనగర్ ఇది కాంగ్రెస్ అడ్డా.. ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసేది డంపింగ్ యార్డ్ 10 ఏళ్లుగా మంత్రిగా ఎమ్మెల్యే గా ఉన్న గంగుల కమలాకర్,ఎంపిగా ఉన్న బండి సంజయ్ డంప్ యార్డు తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదని నిలదీశారు.డంపింగ్ యార్డు వల్ల నిరంతరం పొగ తో శ్వాస ఇబ్బంది అవుతుంది.మొన్న చొప్పదండి కి ముఖ్యమంత్రి వస్తె డంపింగ్ యార్డు తొలగించాలని విజ్ఞప్తి చేశా.. ఆయన సానుకూలంగా స్పందించారు..డంపింగ్ యార్డు ను కరీంనగర్ పట్టణం నుండి తీసేసి కరీంనగర్ హుజూరాబాద్ రూట్ లోకి మారుస్తామని హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డు తొలగించని వారికి ఓటు అడిగే హక్కు లేదు.అన్నారు.రజిత,హారిక ,శారద ల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ల అభ్యర్థులు, సూడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న

# రిటైర్డ్ టీచర్

### పోగొట్టుకున్న బ్యాగును బాధితులకు అందజేత..
### విశ్రాంత ఉపాధ్యాయుడిని
### అభినందించిన స్థానికులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట పట్టణా నికి చెందిన రిటైర్డ్ టీచర్ పుల్లూరి చంద్రశేఖర్ కు ఇటీవల జరిగిన మేడారం మహా జాతరలో దొరికిన దంప తుల బ్యాగు ను వారి కి అందజేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే దొరికిన బ్యాగులో అడ్రస్సు (చిరునామా) చీటీలు ఉండడంతో సదరు బ్యాగు కమలాపూర్ మండలంలోని వేముల సురేష్ కు సంబంధించిన వివరాలు ఉండడంతో వారికి అందజేశారు. ఈ సందర్భంగా పుల్లూరి చంద్రశేకర్ జమ్మికుంటలో మాట్లాడుతూ మహా సముద్రంగా, చరిత్రను మిన్నంటిన మేడారం మహా జాతరలో దొరికిన బ్యాగును సదరు దంపతులకు అందజేశాను అని మీడియా కు తెలిపారు. మేడారంలో దొరికిన బ్యాగు ను కమలాపూర్ మండలం లోని అంబాల వాస్తవ్యులు సురేష్ సహస్ర దంపతుల కు అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ విషయం హుజురాబాద్ నియోజకవర్గం లో మరియు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో చర్చనీయాంశంగా మారింది. పలువురు మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువతీ, యువకులు, గ్రాడ్యుయేట్స్ తదితరులు ఆ రిటైర్డ్ టీచర్ యొక్క నిజాయితీని ప్రశంసించారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ ఉండడం విశేషం.

# ప్రచారంలో దూకుడు పెంచిన సిలివేరు స్వాతి రమేష్

### అండగా నిలిచి ఆశీర్వదిస్తున్న వార్డు ప్రజలు





**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిలివేరు స్వాతి రమేష్ గెలుపు దిశలో పయనిస్తున్నారు. వార్డు ప్రజల సహకారంతో ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఆదివారం నిర్వహించిన ప్రచారంలో వార్డు సమస్యలను పరిష్కరిస్తామంటూ ఒక అవకాశం ఇచ్చే గెలిపించాలని మీ బిడ్డగా మీకు అండగా ఉంటామని వారు ఓటర్లను అభ్యర్థించారు. గతంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు రూపురేఖలు మారుస్తామని వారు తెలిపారు. తమ ప్రచారంలో భాగంగా ఏ ఇంటికి వెళ్లిన వారు ఆదరించి ఆశీర్వది స్తు ఓన్నారని వారి దీవెనలతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచారంలో మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సంఘీభావం తెలుపుతున్నారని వార్డు ప్రజల నుండి వస్తున్న స్పందన తమకు సంతోషాన్ని కలిగిస్తుందని పార్టీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు పరిమళ మాణిక్యం సీనియర్ నాయకులు ఎలగందుల సమ్మయ్య పరగంటి సదానందం బూరుగుపల్లి కిరణ్ క్యాతం రవీందర్ నరేష్ పాల్గొన్నారు.

# నగరంలో రెండేళ్ల కాలంలో పైసా అభివృద్ధి జరగలేదు

### 41వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరుపున
### ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేశానన్నారు మాజీ మంత్రి కరీంన గర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా ఆదివారం రోజున 41 డివిజన్లోని శాతవాహన అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని అపార్ట్మెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఈ రెండేళ్ల కాలంలో పైసా అభివృద్ధి పని కూడా చేయలేదని విమర్శించారు. కేంద్ర మంత్రిగా అభివృద్ధి చేయని బండి సంజయ్ మేయర్ పీటమిస్తే ఏం అభివృద్ధి చేస్తారో వారికే తెలియాలన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయం కోసం పది ఎకరాల భూమి టీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటాయించా మని.. ఇప్పటికీ ఆలయ నిర్మాణం చేపట్టకపోవడం బాధాకరమ న్నారు. 1650 కోట్ల రూపాయలతో నగరాన్ని అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.. అప్పుడు తెచ్చిన నిధులు ఇంకా మిగిలి ఉన్నాయని కనీసం వాటితోనైనా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తోట సుగుణ రాములు కాలనీవాసులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

### నగరపాలక సంస్థ
### కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 8(నినాదం) :** ఎన్నికల సామాగ్రీ పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 2 వ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఎస్ఆర్ఆర్ కళాశాలను సందర్శించారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఎన్నికల సామాగ్రీ పంపిణీ చేసే సెంటర్ తో పాటు బ్యాలెట్ బాక్సులు భద్రపరుచు గదులు, కౌంటింగ్ హాల్ ను తనిఖీ చేసి పరిశీలించారు. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలక సంస్థ సంస్థ అధికారులతో కలిసి నగరంలోని పోలింగ్ స్టేషన్ ను సందర్శించి పోలింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేసిన వసతులు సౌకర్యాలను పరిశీలించి... అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భారీ పోలింగ్ బందోబస్తు మధ్య పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 11 వ తేదిన జరగబోయే పోలింగ్ కోసం 477 పోలింగ్ స్టేషన్లను గుర్తించి... పోలింగ్ కు కావల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా వసతి సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. ఇందులో సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించామని. సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలిస్ బద్రతతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సహకారంతో పోలీస్ బద్రత ఏర్పాటు చేసేలా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ సామాగ్రీ పంపిణీ కి సర్వం సిద్దం చేశామన్నారు. పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేసేందుకు డివిజన్ వారిగా పోలింగ్ స్టేషన్ ప్రకారం కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద లైటింగ్ ఫర్నిచర్, త్రాగు నీటి వసతి, రవాణా కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. మరో వైపు కౌంటింగ్ ప్రక్రియ కోసం కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాలెట్ లెక్కింపు కోసం ట్రేలు, ర్యాకులు, టేబుల్స్ కూడ ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణం లో ముగించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పోలీస్ భద్రత ఏర్పాట్ల నేపథ్యంలో పోలీస్ బంధోబస్తు నిర్వహణకు కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సీపీ గౌస్ ఆలం నిశితంగా పరిశీలించి పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. భారీ బంధోబస్తు ఏర్పాటు పై కమీషన ర్ ప్రఫుల్ దేశాయ్ తో సుదీర్ఘంగా చర్చించారు. బారీ బంధోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఏసిపి వెంకటరమణ, సిఐలు సృజన్ రెడ్డి, రాంచంధర్ రావు, తిరుమల్, నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలలో

# కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా

### సైకో ఎమ్మెల్యే తీరుపై ప్రజల ఆగ్రహం
### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ సిఎన్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం) :** హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని జిహెచ్ఎంసి కార్పొరేటర్ జమ్మికుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సిఎన్ రెడ్డి అన్నారు.జమ్మికుంట పట్టణం లోని 30 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు గాను మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన జిహెచ్ఎంసి కార్పొరేటర్ సిఎన్ రెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహిం చడంతో పాటు ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతి గా నిలిచిన కాంగ్రెస్కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు స్పష్టంగా కనబడుతున్నప్పటికీ పది సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా ప్రజల మీద భారం మోపి ధనాన్ని మొత్తం ఫామ్ అవుతులలోకి పంపించుకుని రాజకీయం చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల పబ్బం ఇక గడవదని ధ్వజమెత్తారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా మరిచిపోయి ఇప్పుడు ఓ సైకోలాగా మారి పిచ్చి పిచ్చి ప్రవర్తనతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు సైతం ఎమ్మెల్యే తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారని వార్డులలో ఉన్న ప్రజలు తనతో ప్రత్యక్షంగా చెప్పినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ఇంటింటికి వెళ్లి వివరించినప్పుడు ప్రజలే తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ఇందిరమ్మ ఇల్లులు గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందుతున్నాయని రేవంత్ సర్కార్ పది కాలాలపాటు తెలంగాణ పాలన చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు పూర్తిగా విసుకు చెంది ఉన్నారని ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు కానీ సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వెల్లడించారు. జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేసేలా చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయ కులు రాకేష్ రెడ్డి, తో పాటు సాయిని రవి ,సజ్జు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎడమ కాల్వలో కారు పడ్డ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

## రెండో మృతదేహానికై బృందాల గాలింపు..





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 8(నినాదం):** నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో శనివారం రాత్రి కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనపై రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం అయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ముకుందాపురం వద్ద సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. సంఘటన జరగడానికి గల కారణాలను, కారు ప్రమాద సంఘటనలో చనిపోయిన వారి వివరాలను, ఇతర వివరాలను స్థానికులు, అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే విషయం పై ఆయన మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన భార్యా భర్తలు తల్లం పుల్లయ్య, పద్మలు ప్రయాణిస్తున్న కారు ముకుందాపురం వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో ఆదుపుతప్పి పడిపోవడం జరిగిందని, విషయం తెలిసిన వెంటనే రెవిన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్ళు, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు ప్రమాద స్థలాన్ని చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే రాత్రి సమయమైనందున కారును వెంటనే బయటకు తీయలేకపోవడం జరిగిందని, ఆదివారం ఉదయం రెస్క్యూ బృందాలు కారును బయటికి తీశాయని, అలాగే ప్రమాదంలో మృతి చెందిన పద్మ మృతదేహం లభ్యం కాగా భర్త పుల్లయ్య మృతదేహం దొరకాల్సి ఉందని, అన్ని బృందాలు ఆదివారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని వెలికి తీస్తామని, ఈ సంఘటనలో ఎన్డిఆర్ఎఫ్ బృందం కూడ తమతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ శనివారం రాత్రి 7:30సమయంలో ముకుందాపురం వద్ద సాగర్ కాల్వలో కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారని కారును వెంటనే గుర్తించిన చీకటి కారణంగా శనివారం వెలికితీయలేకపోయామని, ఆదివారం ఉదయమే కారును బయటకు తీయడం జరిగిందని, అలాగే చనిపోయిన మహిళ మృతదేహాన్ని కూడా వెలికి తీశామని, అన్ని శాఖల సమన్వయం, సహకారంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని కూడా వెలికి తీస్తామన్నారు. రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, స్థానిక రెవెన్యూ,పోలీస్, ఇతర అధికారులున్నారు.

## వృద్ధుల ఇంటి వద్దకే సన్నబియ్యం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 8(నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం, దిలావర్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బెజ్జం సాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ను నేరుగా వయసు పైబడిన వయోవృద్ధులకు అందించే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. పేదలు కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యంను తీసుకునేందుకు వయోవృద్ధులు రేషన్ షాపులకు రాలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ బెజ్జం సాయి స్వయానా ప్రతినెల సన్న బియ్యం వృద్ధులకు అందించేందుకు నిర్ణయించారు. ప్రతినెలా రేషన్ షాపుల నుంచి వృద్ధులకు సంబంధించిన బియ్యాన్ని తాను తీసుకొని వారి వారి ఇళ్లకు వెళ్లి అందించే ప్రక్రియ ప్రారంభించడంతో వృద్ధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్తాల సుధాకర్ రెడ్డి, వార్డు మెంబరు జంగం నాగరాజు, రేవూరి సునీత, మట్టపల్లి సైదులు, మట్టపల్లి వెంకన్న, గుజ్జుల వెంకట్ రెడ్డి, గుండబోయిన మల్లికార్జున్, గంధం సైదులు, మడుపు నరేష్, రాయి కింది విక్రమ్, చింతల మహేష్, గుండెబోయిన సాయి, మేడం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్‌గా రాజు




**మహాదేవపూర్, ఫిబ్రవరి 8.(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చిన్మయి ఫోటో స్టూడియో నిర్వాహకులు పంతకాని రాజుకు జాతీయ ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఇయర్ ఆఫ్ ది అవార్డు 2025 లభించింది. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ గ్రాండ్ మాస్టర్,ప్రఖ్యాత ఫోటో ఆర్టిస్ట్, సిగ్మా ఫోటోగ్రఫి అకాడమీ ఇండియా వ్యవస్థాపకులు ఎంసి శేఖర్ నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పెస్టివల్ 2026 "ఫోటో కాంటెస్ట్"లో వివాహ వేడుకల ఆనందాన్ని తెలియజేసే నూతన వధూ వరుల తలంబ్రాలు ఛాయాచిత్రానికి ఈ అవార్డు లభించడం విశేషం. హైదరాబాద్‌లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ సొసైటీ ఛైర్మెన్ సివి సత్యనారాయణ,ఫిల్మ్ ఛాంబర్ ఛైర్మెన్ తమ్మీ రెడ్డి భరద్వాజా,సిగ్మా అకాడమీ ఛైర్మెన్ జనార్ధన్,ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ నిర్వాహకులు అభిమన్యు రెడ్డి,జె ఎన్ యూ ప్రిన్సిపల్, ఇప్పలపల్లి రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. బెస్ట్ వెడ్డింగ్ అవార్డు రాజుకు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## 48 గంటల ముందునుండి ఎన్నికల ప్రచారం నిర్వహించొద్దు

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 8 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు ముగిసే సమయానికి నిర్దేశించిన 48 గంటల ముందునుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీలో ఉండే అభ్యర్థులకు సూచించారు. ఈ మేరకు ఆయన ఉత్తర్వులు జారీ చేస్తూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయకూడదని చెప్పారు. ప్రత్యేకించి ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్నవారు, రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ఊరేగింపుల వంటివి నిర్వహించరాదని తెలిపారు. అంతేకాక వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎన్నికల ప్రచార విషయాన్నీ ప్రదర్శించరాదని, ఆయా పోలింగ్ ప్రాంతాలలోని ప్రజలను ఆకర్షించే ఉద్దేశంతో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకూడదని, ఎన్నికల ప్రచార విషయాన్ని ప్రచారం చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పై కార్యక్రమాలు చేపట్టినట్లయితే నిషేధిత ఆజ్ఞలను ఉల్లంఘించిన వ్యక్తికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని కోరారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 8 (నినాదం) :** ఈనెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను ఈనెల 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పబ్లిక్ మరియు ప్రైవేట్ అండర్ టేకింగ్స్ , ఫర్మ్ లలో పని చేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం -1881 కింద చెల్లింపుతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర 6 మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, ఇతర అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు, పబ్లిక్ ప్రైవేట్ అండర్ టేకింగ్, ఫర్మ్ ల లో పనిచేసే ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 8 (నినాదం):** అధునాతనల్యాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్ర చికిత్సతోభారీ గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను విజయవంతంగా యశోదా హాస్పిటల్స్ వైద్యబృందం నేతృత్వంలో తొలగించడం జరిగిందని మలక్ పేట యశోద ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 40 ఏళ్లు పైబడిన మహిళలకు గర్భాశయ ఫైబ్రాయిడ్లు ఏర్పడుతున్నాయని వీటిని ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం వలన ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవచ్చు అని అన్నారు. ఫైబ్రాయిడ్లు ఏర్పడినట్లయితే ముందుగా క్యాన్సర్ టెస్ట్ కు శాంపిల్ పంపించి నిర్ధారణ అయ్యాక క్యాన్సర్ లేనివారికి కేవలం ఫైబ్రాయిడ్లు మాత్రమే తొలగించడం జరుగుతుందని క్యాన్సర్ ఉన్నట్లయితే గర్భాశయం తొలగించాల్సి ఉంటుందనిసూచించారు. మారుతున్న ఆహారపు అలవాట్ల వలన జన్యు సమస్యల వలన ఈ ఫైబ్రా ఇడ్లు ఏర్పడే అవకాశం ఉంటుందని వీటిని సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే ఎటువంటి ముప్పు ఉండదని తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ కె .శ్రీనివాస్ రెడ్డి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర,పి ఆర్ ఓ వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతు




**జవహర్ నగర్, ఫిబ్రవరి 8 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటపల్లి శంకర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ లోని దళిత సంక్షేమ భవన్లో కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం దేశవ్యాప్త సమ్మెపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా తోటపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదీన కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. జాతీయ ఆస్తులు ప్రజాసేవల ప్రైవేటీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను మేధావులంతా తిరస్కరించాలని, కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న ఈ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన కార్మిక సంఘాలు దళిత సంఘాలు సబ్బండ వర్గాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఫలితంగా యువత ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని కార్మికుల హక్కులను హరించి వేయడం సామాజిక భద్రత నిరాకరించడం యువత ముఖ్యంగా శ్రామిక ప్రజలుకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను బలహీనపరచి సంస్కరణల పేరుతో దోపిడీకి కారణమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రత న్యాయమైన వేతనాలు సురక్షితమైన పని పరిస్థితులను కోల్పోతామని ముఖ్యంగా యువకులకు కాంట్రాక్టు కార్మికులకు ఈ లేబర్ కోడ్లు తీవ్ర నష్టం కలిగిస్తాయని తెలిపారు. ఈనెల 12న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెకు మేడ్చల్ నియోజకవర్గం లోని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు భారీ ఎత్తున పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షు కార్యదర్శి శ్యామలా లత, స్వరూపా నాయక్, అధ్యక్షులు ఎల్లయ్య, సిపిఐ కార్యదర్శి కొండా సత్యం సాగర్, రైతు సంఘం నాయకులు నరసింహ, డి. మల్లిక, జయమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి బీఎస్పీ ఆర్థికసాయం



**కోదాడ, ఫిబ్రవరి 8 (నినాదం):** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ పరామర్శించారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, రాజేష్ తల్లి లలితకు లక్ష రూపాయల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ, కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ పార్టీలను వదిలివేసి, ఎటువంటి తప్పు చేయని కర్ల రాజేష్‌ను ప్రభుత్వమే హత్య చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ముదిరాజ్, దయాకర్ మౌర్య, కరుణాకర్ బహుజన్, సాలె రామారావు, కత్తి వీరన్న, కర్ల ప్రేమానంద్, యర్రా రాంబాబు, నియోజకవర్గ అధ్యక్షులు కాంపాటి వీరస్వామి, గోపాల స్వామి, మాతంగి యోసుబాబు, మామిడి స్టాలిన్, కాన్షీరాం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా బరిలో స్వతంత్ర అభ్యర్థి

### 7వ వార్డులో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న స్వతంత్ర అభ్యర్థి మూడవ కవిత

### బ్యాట్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 08(నినాదం):** పార్టీలకు అతీతంగా గెలుపుకై 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి మూడవత్ కవిత ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. వివిధ రాజకీయ పార్టీలు, పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల నాయకుల మెప్పు పొందడం కోసం వార్డ్ లో ఉండే నాయకులు అబద్ధాలే హామీగా చెప్పుకుంటూ,ప్రజలను మోసం చేస్తున్నారని అలాంటి మోసాలకు తావు ఇవ్వకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచాను అన్నారు. బ్యాట్ గుర్తుపై అమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అమ్ముకోకుండా, అభివృద్ధి చేసే నాయకుని ఎన్నుకోవాలని కోరారు. ఏడవ వార్డు లలో ప్రజలు పడుతున్న కష్టాలను స్వయంగా దగ్గరుండి చూస్తున్న వ్యక్తిగా,ఆ సమస్యలను తీర్చాలనే ఆలోచనతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచాను అని అన్నారు. ఓటర్లు వివేకవంతులు కావున కోటరు సీసకో,100 నోటుకో ఓటును అమ్ముకోకుండా,ఐదు సంవత్సరాల జీవిత కాలాన్ని తాకట్టు పెట్టుకోకుండా ప్రశ్నించే గొంతుకగా ఓటు వేయాలని కోరారు. వారి వెంట వార్డ్ మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రచారం చేశారు.

## 22వ వార్డులో కమలం జెండా ఎగరవేస్తాం





### పెంద్ర కమలమ్మ కృష్ణను ఆశీర్వదించండి

### బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

### గెలిస్తే వార్డును దత్తత తీసుకుంటా..

### జాతీయ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నినాదం):** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 22 వ వార్డులో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేస్తామని. మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 22 వ వార్డులో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలని కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. పేదింటి ఆడపిల్లకు తులం బంగారం ఇస్తామని చెప్పిన అధికార పార్టీ బంగారం ఎవరికి ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా లో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కేవలం సోషల్ మీడియాలోనే కనబడేదని అన్నారు. రెండుసార్లు బిజెపి పార్టీ నుండి ఓడిపోయిన పెంద్ర కమలమ్మ కృష్ణ దంపతులపై గూడెంలో వార్డులో సానుభూతి ఉందని ఈసారి తప్పక విజయం సాధిస్తారని పేర్కొన్నారు. డబ్బు సంపాదించుకోవడానికి వారు రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేయడానికి వచ్చారని కొనియాడారు. పదవి ఉన్నా లేకపోయినా నిత్యం వార్డు సమస్యలపై పోరాడుతూ ఉన్నారని అన్నారు. అనంతరం వార్డులో గడపగడపకు ప్రచారం చేసి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ జిల్లా నాయకులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి : ఇద్దరిపై పలు సెక్షన్లతో కేసు

**కోదాడ, ఫిబ్రవరి 8 (నినాదం):** కోదాడ మున్సిపాలిటీలోని 7వ వార్డులో వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్లపై జరిగిన దాడి ఘటనలో ఇద్దరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదు చేశారు. ఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టుల ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ, ఆర్డీఓలకు జర్నలిస్టు సంఘాల నేతలు వినతి పత్రాలు అందజేశారు.


## లైసెన్స్‌డ్ సర్వేయర్ల జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**సిద్దిపేట ఫిబ్రవరి 08(నినాదం):** సిద్దిపేట జిల్లా లైసెన్స్‌డ్ సర్వేయర్ల అసోసియేషన్ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల వివరాలను వెల్లడించారు. జిల్లా అధ్యక్షులుగా గుండుకాడి ప్రశాంత్ కుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధ్యక్షులుగా గుండుకాడి ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షులుగా బాకి యమున, బైరగోని మహేష్ ప్రధాన కార్యదర్శులుగా కుక్కల తిరుపతి యాదవ్, కంభం శ్రీనివాస్ పటేల్ కోశాధికారిగా మాడుగుల ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా యమ అరవింద్, కుక్కల మౌనిక, వై. అఖిల్ రెడ్డి, పసుల అఖిల్, ఎర్రోళ్ల రేణుక, ఎండి. అవేయిస్ పాషా, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు గుండుకాడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు అలోక్ కుమార్



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 8 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు అలోక్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులు, కాగజ్ నగర్ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈనెల 11వ తేదీన పోలింగ్ 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని, ఈ క్రమంలో విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో ఘనంగా గంగమ్మ జాతర



**కోదాడ, ఫిబ్రవరి 8 (నినాదం):** అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామదేవత గంగమ్మ జాతరను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే గంగమ్మ ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు నిర్వహించగా భక్తులు తరగని భక్తిశ్రద్ధలతో అమ్మవారినిదర్శించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులను చల్లగా చూడాలని, పంటలు పండాలని, గ్రామానికి ఎలాంటి అపశ్రుతులు లేకుండా కాపాడాలని కోరుకుంటూ ప్రతి ఏటా ఈ జాతరనునిర్వహిస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. జాతర శాంతియుతంగా ముగియడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్తినేని కోటేశ్వరావు,చిత్తలూరి వెంకటేశ్వర్లు ,గోపతి సత్యనారాయన ,గోపతి వెంకటేశ్వర్లు, కీత లక్ష్మినారాయణ ,గోపతి సురేష్ ,అరేపూడి వెంకటేశర్లు ,గోపాతి చిన్న వెంకటేశ్వర్లు, బత్తుల ఉప్పలు పాల్గొన్నారు.

# ఒగ్గు రమేష్‌ను గెలిపించండి...

## 28 వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయిస్తా : నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్..

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విద్యావేత్త ఒగ్గు రమేష్‌ను వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం 28వ వార్డులో ఒగ్గు రమేష్‌తో కలిసి ప్రణవ్ బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డు ప్రజలు రమేష్‌ను గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తానని అన్నారు.




జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం)



### యుద్ధం చేసేవాడికి కత్తిని అందించాలి

యుద్ధం చేసే వాడికి కత్తి అవసరం ఉంటుందని అలాగే అధికార పార్టీకి చెందిన నాయకుడికి ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రణవ్ తెలిపారు. గతంలో ఈ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని మార్పు సాధ్యమైతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందరికీ అందుబాటులో ఉండే ఒగ్గు రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలను ఇంచార్జ్ సీఎం రెడ్డితోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

### "ఒక్కసారి అవకాశం ఇవ్వండి... ?

# నిజాయితీగా సేవ చేస్తా"

## బిఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ అభ్యర్థి జావేద్ భాయ్



**జమ్మికుంట,ఫిబ్రవరి8(నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో బిఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా జావేద్ భాయ్ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల విశేష ఆదరణ పొందుతున్నారు. ధనవంతుడిని కాదు, గుణవంతుడిని గెలిపిం చాలంటూ ప్రజలను కోరుతూ గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. సమస్యల పరిష్కారంలో పరిశోధనాత్మక దృక్పథంతో, పేదలకు ఆపన్నహస్తం అందించే నాయకుడిగా జావేద్ భాయ్ ప్రజల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు.

గెలుపొందిన తర్వాత వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. 19వ వార్డులో మార్పు కావాలన్న ఆకాంక్షతో ప్రజలు జావేద్ భాయ్‌కు మద్దతు తెలుపుతున్నారు. ప్రచారంలో ప్రతి ఇంటి నుంచి లభిస్తున్న స్పందన ఆయన గెలుపుపై నమ్మకాన్ని పెంచుతోంది.



# నయా కాబిల్...

# నాగరాజుతోనే ఓటరు దిల్

52 వ డివిజన్‌లో సంచలన సమీకరణాలు
చిదురాల వైపే ప్రజల స్పష్టమైన మొగ్గు.
గెలిపిస్తే ఆదర్శ డివిజన్‌గా మారుస్తా.
ఏఐఎఫ్ బి పార్టీ అభ్యర్థి నాగరాజు హామీ



**రామగుండం, (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలోని 52వ డివిజన్ రాజకీయంగా హీట్ పెంచు కుంటోంది. ఈ డివిజన్‌లో కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో ఉన్న చిదురాల నాగరాజుకు రోజురోజుకీ ప్రజల మద్దతు గణనీయంగా పెరుగుతోంది. ప్రజల సమస్యలే అజెండాగా ముందుకు...ఇంటింటి ప్రచారంలో భాగంగా డివిజన్ ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా వింటూ, పరిష్కారాలపై స్పష్టమైన హామీ ఇస్తున్న నాగరాజు ప్రచారం ప్రజల మనసులను గెలుచుకుంటోంది. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశు ధ్యం, యువత ఉపాధి వంటి మౌలిక సమస్యలపై ఆయన చూపుతున్న అవగాహన ప్రజలను ఆకట్టుకుం టోంది. ఆదర్శ డివిజన్ నిర్మాణమే లక్ష్యం"నన్ను గెలిపిస్తే 52వ డివిజన్‌ను ఒక ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాను" అంటూ నాగరాజు ఇస్తున్న హామీపై ప్రజల్లో విశ్వాసం బలపడుతోంది. మాటల్లోనే కాదు, చేతల్లో చూపిస్తానన్న ధీమాతో ముం దుకు సాగుతున్నారు.



### ప్రజల నోట ఒక్కటే మాట...

డివిజన్ అంతటా ఒకే మాట వినిపిస్తోంది "ఎవరు ఎన్ని చెప్పినా ఈసారి మా ఓటు నాగరాజుకే" అని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. యువత, మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల నుంచి ఆయనకు అనుకూల స్పందన కనిపిస్తోంది.

గెలుపు దిశగా నాగరాజు అడుగులు రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాభి మానంతో, 52 వ డివిజన్‌లో చిదురాల నాగరాజు గెలుపు దిశగా అడుగులు వేస్తున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# పనితీరు ఘనం.. ఘనముకులతోనే జనం..



## 51 వ డివిజన్‌లో కాంగ్రెస్ జోరు

తిరుపతికే మెజారిటీ ప్రజల మద్దతు

## రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ

ప్రజారంజకంగా తిరుపతి ప్రచారం



**రామగుండం, (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 51 వ డివిజన్ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఘనముకుల తిరుపతి ప్రజల మధ్య విస్తృత ఆదరణతో ముందుకు దూసుకుపోతున్నారు. రోజు రోజుకి ఆయనకు మద్దతు పెరుగుతూ ఉండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తిరుపతి గతంలో ఎంతో ఘనంగా పనిచేసారని,కనుక ప్రస్తుత ఎన్నికల్లో తామంతా తిరుపతి వెంటే ఉంటామని అక్కడి జనం ఘంటాపథంగా చెబుతున్నారు.
డివిజన్ అంతటా చేపడుతున్న గడపగడపకి ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ, పరిష్కారాలపై భరోసా ఇస్తూ తిరుపతి సైతం ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు.
అభ్యర్థి సరళ స్వభావం, అందుబాటులో ఉండే నాయకత్వ శైలి ప్రజలను ఆకట్టుకుంటోంది.
"ఎవరి నోట విన్నా ఘనముకులకే ఓటు" అన్న మాటలు ఇప్పుడు 51 వ డివిజన్‌లో సాధారణంగా వినిపిస్తున్నాయి.
డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల నమ్మకమే ఆయుధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘనముకుల తిరుపతి సాగిస్తున్న ఈ ప్రచారం ఎన్నికల ఫలితాలపై కీలక ప్రభావం చూపేలా కనిపిస్తోంది.

## రెండో వార్డులో కారు స్పీడ్...

# ప్రత్యర్థులకు బేజార్!

## ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి శిల్ప వేణు గోపాల్ రావు

### కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోలినేని శిల్ప వేణు గోపాల్ రావు ప్రచారం జోరుగా సాగుతోంది. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అండదండలతో రెండో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఒక అవకాశం ఇచ్చి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



### అవినీతిరహిత పాలనే లక్ష్యం

అవినీతి లేకుండా, నిష్పక్షపాతంగా, నిజాయితీతో ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని శిల్ప వేణు గోపాల్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని, ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### చైతన్యవంతులైన రెండో వార్డు ప్రజలు

రెండో వార్డు ప్రజలు చైతన్యవంతులని, ఎవరు గెలిస్తే న్యాయం జరుగుతుందో వారికి స్పష్టంగా తెలుసునని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా పనిచేసే వారిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారి ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచి వార్డు ప్రజలకు సేవ చేస్తామని చెప్పారు.




### వార్డు అభివృద్ధికి స్పష్టమైన హామీలు

రెండో వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా అసంపూర్తిగా ఉన్న స్మశానవాటికను అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఇల్లంతకుంట నుంచి దుబ్బ మల్లన్న దేవస్థానం వరకు రహదారి నిర్మాణం చేపడతామని, అలాగే 92, 93 సర్వే నంబర్లలో దళితులకు పట్టాలు ఇచ్చి హద్దులు చూపించని సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని పేర్కొంటూ, ఒక అవకాశం ఇస్తే నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పని చేస్తానని శిల్ప వేణు గోపాల్ రావు తెలిపారు.

# 23వ వార్డు ప్రజలే నా బలం-బలగం

## దళిత బిడ్డకు అవకాశం ఇవ్వండి..

### స్వతంత్ర అభ్యర్థి మొలుగు దిలీప్



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో గౌను గుర్తుపై ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మొలుగు దిలీప్ (ప్రశాంత్ కుమార్) తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా మచ్చలేని రాజకీయ జీవితం కొనసాగిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవ చేశానని ఆయన తెలిపారు. కరోనా కష్టకాలంలో నిత్యవసరాలు, అత్యవసర సేవలతో ప్రజల మధ్యే ఉండి పనిచేశానని, తన సేవల గురించి గతంలో ప్రాతినిధ్యం వహించిన 12వ వార్డు ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని 12వ వార్డును జమ్మికుంటలో ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దానని చెప్పారు.



### దళిత బిడ్డ రాజకీయాలు చేయకూడదా?

దళిత కుటుంబంలో పుట్టిన నేను కుల, మతాలకు అతీతంగా అందరికీ సేవ చేశానని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాసేవ కొనసాగుతుందని దిలీప్ స్పష్టం చేశారు. తనను ఓడించాలనే ఉద్దేశంతో కొంతమంది కులాన్ని బూచిగా చూపిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కుటుంబానికి చెందిన నన్ను 12వ వార్డు ప్రజలు తమ ఇంటి బిడ్డగా భావించి పదేళ్ల పాటు గెలిపించారని గుర్తు చేశారు. రిజర్వేషన్ కారణంగా అక్కడ పోటీ చేయలేక 23వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గౌను గుర్తుపై బరిలోకి దిగినట్లు తెలిపారు. ఈ వార్డు ప్రజలు తనకు ఆత్మీయులని అన్నారు.

### ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే..

23వ వార్డు ప్రజలే తన బలం, బలగమని పేర్కొంటూ, ఎవరి బెదిరింపులకు భయపడనని, ఊపిరి ఉన్నంతవరకు నిజాయితీగా ప్రజాసేవ చేస్తానని దిలీప్ ధీమా వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకే 12వ వార్డు ప్రజలు రెండుసార్లు గెలిపించారని, అదే ఆశీర్వాదంతో 23వ వార్డు ప్రజలకు కూడా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

NINADAM CINEMA

## రేసింగ్ ట్రాక్‌పై కోలీవుడ్ స్టార్స్.. అజిత్‌ని కలిసిన శివకార్తికేయన్

అబుదాబీలోని యాస్ మెరీనా సర్క్యూట్‌లో జరుగుతున్న 'యాస్ స్పీడ్ ఫెస్టివల్'లో ప్రముఖ నటుడు రేసర్ అజిత్ కుమార్‌ను నటుడు శివకార్తికేయన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నాడు. అజిత్‌తో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ శివకార్తికేయన్ స్పెషల్ పోస్ట్ పెట్టాడు. "నిజమైన ప్యాషన్, అంకితభావం, పట్టుదలను ప్రత్యక్షంగా చూశాను. ఒక గొప్ప వ్యక్తితో గడిపిన ఈ రోజు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఎప్పటికీ మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటాను ఏకే సార్" అంటూ తన సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. ఈ ఫోటోల్లో శివకార్తికేయన్ 'అజిత్ కుమార్ రేసింగ్' జెర్సీ ధరించి కనిపించడం విశేషం.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787